రిపేరింగ్‌లో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

రిఫ్రిజిరేటర్, ఏసీ రిపేరింగ్ మరియు సర్వీసింగ్‌లో ఉచిత శిక్షణకు సంగారెడ్డి మెదక్ జిల్లాల గ్రామీణ పురుషుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎస్‌బిఆర్ఎస్ఈటీ డైరెక్టర్ వంగా రాజేంద్రప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 19 నుండి 45 ఏండ్ల లోపు వయస్సు గల గ్రామీణ పురుషులు శిక్షణకు అర్హులన్నారు. మెదక్, సంగారెడ్డి జిల్లాల గ్రామీణ ప్రాంత పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈనెల 24 నుండి నెల రోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణా కాలంలో ఉచిత వసతి, భోజన సౌకర్యంతో పాటు యూనిఫారం మరియు టూల్ కిట్ ఇస్తారన్నారు. అభ్యర్థులకు చదవటం, రాయడం వచ్చి ఉండాలన్నారు. అభ్యర్థులు తెల్ల రేషన్ కార్డ్‌తో పాటు ఆధార్ కార్డు, నాలుగు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలతో సంగారెడ్డి ,బై పాస్ రోడ్ లోని వెలుగు ఆఫీస్ పక్కన గల స్టేట్ బ్యాంక్ శిక్షణ కేంద్రంలో జులై 22వ తేదీ లోపు తమ పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను 9704446956, 9490129839 నంబర్లకు వాట్సాప్ చేయవచ్చని సూచించారు. వివరాలకు ఉదయం 10:00 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు సంప్రదించవచ్చన్నారు. ఆసక్తిగల జిల్లాకు చెందిన గ్రామీణ అభ్యర్థులు ఇట్టి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నవతెలంగాణ

1

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 12 జులై 2023



మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని ఉత్తమ్‌నగర్ కాలనీలో చినుకు పడితే చాలు మురుగునీటితో కాలు బయట పెట్టడం కష్టంగా మారిందని.. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి మంగళవారం కాలనీవాసులు వెళ్లి.. సమస్య పరిష్కారం కోసం ఎమ్మెల్యేకు మెమోరాండం ఇచ్చారు. కాలనీలో మురుగు నీరు రోడ్లపై పారు తున్నదని.. దాంతో అంటువ్యాధులు ప్రబలుతున్నాయని కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఈ సమస్యను పరిష్క రించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ వాసులు శ్యామ్, గోపాల్, శ్యామ్ సుందర్, పవన్, సంగమేశ్వరు, రాములు, నారాయణ, లాల్ సింగ్, రఘు, కృష్ణ, శ్రీశైలం, దేవపుత్ర, సన్ని తదితరులు పాల్గొన్నారు.



జాతీయ పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి జాతీయ పురస్కారాల కోసం జిల్లాలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు ఈనెల 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యా ధికారి వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకనటలో తెలిపారు. http://nationalawardstoteachers.education gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత మండల విద్యాధికారిని సంప్రదించవచ్చని, లేదా వెబ్‌సైట్ నుండి పొందవచ్చని సూచించారు.

అక్రమకట్టడాల కూల్చివేత



నవతెలంగాణ-కంది

మండలంలోని మామిడిపల్లి గ్రామంలోని పల్లెప్రగతి భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న ఇంటి కట్టడాలను తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీడీఓ విశ్వప్రసాద్, రెవెన్యూ సిబ్బందితో కలసి మంగళవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే.. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జనాభా నియంత్రణ అందరి బాధ్యత



నవతెలంగాణ-సంగారెడ్డి

చిన్న కుటుంబమే చింతల్లేని కుటుంబమని, అధిక సంతానం కల్గిన కుటుంబం అనేక సమస్యలతో బాధపడుతున్నా యని.. తక్కువ జనాభా గల్గిన దేశాలు సుఖసంతోషాలతో, అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని, కాబట్టి జనాభా కట్టడికి అందరూ కృషి చేయాలని జీఎస్టీ చైర్మెన్ లయన్ శంకరి విజయేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం కంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బహుమతులను అందచేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథి మాట్లాడారు. అధిక జనాభావల్ల ఆహార సమస్య, గృహవసతి, నిరుద్యోగ తదితర సమస్యలు తలెత్తి.. దేశం అభివృద్ధి చెందలేదన్నారు. కాగా ఉపన్యాసం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులను ప్రోగ్రామింగ్ చైర్మెన్ లయన్ తుపాకుల సతీష్ కుమార్ దాతృత్వంతో లయన్స్ క్లబ్‌ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ ద్వారా అందజేశారు. ప్రథమ బహుమతిగా రూ.1,000, ద్వితీయ బహుమతిగా రూ.500, తృతీయ బహుమతి రూ.300లను అందజేశారు.

ఘనంగా బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

150 మందికి బియ్యం, కూరగాయలు పంపిణి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని పాత బస్తిలో బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను సంగారెడ్డి జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీలోని సుమారు 150 మందికి ఒక్కొక్కరికి 5 కిలోల బియ్యం, కూరగాయలు (టమాట, పచ్చిమిర్చి, బెండకాయలు, ఉల్లిపాయ, ఆలుగడ్డ) పంపిణీ చేసారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమార్ పై తనకు ఉన్న అభిమానంతో ఇలా ప్రతి సంవత్సరం సేవ కార్యక్రమాలు చేస్తున్నట్టు చెప్పారు. అలాగే బండి సంజయ్ కుమార్ ఉన్నత స్థాయికి ఎదిగి పార్టీని ఇంకా బలోపేతం చేయాలాని కోరుకుంటూ.. అయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కెజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి, ఉదయ్ కిరణ్, కౌన్సిలర్లు టీ. సాయి కిరణ్ రెడ్డి, వి.శ్రీకాంత్ యాదవ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు డి. స్రవంతి నరసింహ రెడ్డి, జిల్లా మహిళా కార్యవర్గ సభ్యురాలు టీ. మేఘన రెడ్డి, సీనియర్ నాయకులు జి. రాఘవేంద్ర రెడ్డి, బి. రాజు, వసంత్ కుమార్,రాజ్ కుమార్, రవి కుమార్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బోనాల జాతరలో కాంగ్రెస్ నేతల పూజలు



నవతెలంగాణ-జిన్నారం

ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా జిన్నారం మండలం ఇమామ్‌నగర్, రాళ్ళకత్వ గ్రామాల్లో వైభవంగా బోనాల ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులు గంగు రమేష్, సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, చిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డె క్రిష్ణ, ఉపాధ్యక్షులు రాజు గౌడ్ బృందాలు ప్రత్యేకంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇమామ్ నగర్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాళ్ళకత్వ గ్రామ అధ్యక్షుడు సుధాకర్, భాస్కర్ గౌడ్, ప్రసాద్, మలేష్, శ్రీనివాస్, రవి, యూత్ కాంగ్రెస్ శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సీఐని సన్మానించిన మాజీ జెడ్పీటీసీ, కౌన్సిలర్లు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం పురపాలక సంఘం నూతన సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నాయిమొద్దీన్‌ని జిన్నారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కొలన్ బాల్‌రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. బొల్లారం పురపాలక సంఘంలో శాంతి భద్రతల పరిరక్షణకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వి. వేణు పాల్ రెడ్డి,గుడ్ల సుజాత మహేందర్ రెడ్డి, బి సంధ్య జైపాల్ రెడ్డి, రత్నం, ప్రభు, పుండరీకం, బీరప్ప యాదవ్, సతీష్, నాయకులు బషీర్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

విడ్డూరంగా రేవంత్‌రెడ్డి మాటలు..





నవతెలంగాణ-మునిపల్లి, కోహిర్

రైతులను కించపరిచే విధంగా.. వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ సరిపోతుందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉన్నదని మునిపల్లి గ్రామ సర్పంచ్ రమేష్, కోహిర్ మండలంలోని బిలాల్‌పూర్ సర్పంచ్ ఎం.నర్సింలు అన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం మునిపల్లి, బిలాల్‌పూర్ రైతు వేదికల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతు సంక్షేమం కోసం 24 గంటల ఉచిత కరెంట్‌ను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. అలాంటిది రైతులను కించపరిచేలా రైతులకు మూడు గంటల కరెంటు మాత్రమే సరిపోతుందని రేవంత్‌రెడ్డి మాటలాడడం ఎంతవరకు సమంజసమన్నారు. వెంటనే ఆ మాటలను రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మునిపల్లిలో గ్రామ శాఖ అధ్యక్షుడు నర్సింలు, రైతులు చేవెళ్ల రాములు, గొల్ల రాములు, మన్నే మానయ్య, కర్నళ్ళ బసంతి, రాములు, ఖాజా మియా, నాయకులు నాగరాజు గౌడ్, ప్రకాష్, చంద్రయ్య, బాలు, సురేష్, శ్రీశైలం, మహేష్, కోహిర్‌లో పార్టీ మండలాధ్యక్షులు కె.నర్సిములు యాదవ్, బిలాల్‌పూర్ ఉపసర్పంచ్ శైలజ నర్సిములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు బోనాల పండుగ

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ గ్రామంలో నేడు ఊరడమ్మ బోనాల పండుగను నిర్వహించనున్నట్టు గ్రామ పెద్దలు తెలిపారు. గ్రామంలోని వీధుల గుండా మహిళల బోనాల ఊరేగింపు ఉంటుందన్నారు. ఇందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని.. భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అన్నదాన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ధరణిపై రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ సమీక్ష

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

జీఓ 58, 59, 76, 118 కింద భూ క్రమబద్ధీకరణ, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ధరణిలో నూతన ఆప్షన్ పై హైదరాబాద్ నుంచి రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్‌లు, రెవెన్యూ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించినట్టు జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీఓ 59 కింద గతంలో వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల కంటే అధికంగా చెల్లించాల్సిన 1458 దరఖాస్తు దారులు ఇప్పటి వరకు చెల్లింపులు ప్రారంభించలేదని, వెంటనే వారికి నోటీసులు జారీ చేసి చెల్లింపు చేయని పక్షంలో భవన నిర్మాణాల కూల్చివేతలు ప్రారంభించాలని సూచించినట్టు తెలిపారు. జీఓ 59 కింద లక్ష లోపు చెల్లించాల్సిన 3689 దరఖాస్తుదారులకు సైతం నోటీసు అందించి త్వరితగతిన చెల్లింపు చేసేలా అవగాహన కల్పించాలని తెలిపారన్నారు. జీఓ 58 కింద గతంలో 20 వేల 668 మంది లబ్ధిదారులకు పట్టాలను ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధం చేశామని, వాటిలో 561 పట్టాల పంపిణీ ఇంకా పెండింగ్ ఉందని దీనిని రెండు రోజుల్లో పూర్తి చేయాలని సూచించినట్టు చెప్పారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జీఓ 58, 59 ,76 కింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జీఓ 58 కింద 1,20,357 జీఓ 59 కింద 57,661, జీఓ 76 కింద 11, 810 దరఖాస్తులు వచ్చాయని, వీటిని క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని సూచించారని, జీఓ 118 కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులు 15 రోజుల పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు. ధరణి కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్‌లకు ఆయన సూచించారని.. భూ సమస్యల పరిష్కారం కోసం దరణిలో కొత్తగా ఐదు మాడ్యూల్స్ అందుబాటులోకి తెచ్చామని, ధరణి సేవలను విస్తృతం చేయడంతో పాటు చిన్న, చిన్న లోపాలను సవరించడం జరుగుతుందన్నారు. ఆర్.ఎస్.ఆర్ ప్యూరిఫికేషన్ కోసం ముందస్తుగా 5 ఎకరాల పై ఉన్న 12,546 కేసులను మండలాల వారిగా గుర్తించి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారని, మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణ సవరణ దరఖాస్తులలో ఆర్.ఎస్.ఆర్ విస్తీర్ణం, ప్రస్తుతం ఉన్న సర్వే నెంబర్‌లు పరిశీలించి పరిష్కరించాలని ఆయన తెలిపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో అబ్దుల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.






రూ.30 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని కంది గ్రామ శివారులో గల జాం జాం ధాబా వెనుకాల ఉన్న కొత్త కాలనీలో దాదాపు రూ.30 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతాప్రభాకర్ మంగళవారం భూమిపూజ చేశారు. ఆయనతోపాటు జెడ్పీటీసీ కొండల్‌రెడ్డి, ఎంపీపీ సరళ, సర్పంచ్ విమల వీరేశం, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు పుష్కలం.. ప్రతిపాదనే ఆలస్యం

- స్పష్టీకరించిన కేంద్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ మహమ్మద్ అస్లాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఏ విద్యా సంస్థ లోని అధ్యాపకు లైన ఫలానా అంశంపై పరిశోధన చేపడతామని, అందుకు తగ్గ అర్హతలను చూపుతూ ప్రతిపాదనలు పంపితే, దానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని భారత శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పూర్వ సలహాదారు, బయోటెక్నాలజీ (డీబీటీ) కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ అస్లాం చెప్పారు. హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'డీబీటీలో పరిశోధన-అభివృద్ధికి నిధుల లభ్యత అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆయన అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు. ఒక పరిశోధనా ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించుకోవాలంటే, ముందుగా ప్రాజెక్టు ప్రతిపాదన చాలా ముఖ్యమైనదని, దాని గురించి విడమరిచి చెప్పగలగాలని ఆయన స్పష్టీకరించారు. ఓ ప్రాజెక్టుకు నిధుల ప్రతిపాదన వచ్చినప్పుడు నిపుణుల కమిటీ ఆ ప్రాజెక్టు పేరు, దాని లక్ష్యాలను మాత్రమే కాకుండా సాధ్యాసాధ్యాలు, పరిశోధనాంశాన్ని ఎలా నిర్వచించారు వంటివన్నీ ముందుగా పరిశీలిస్తారని చెప్పారు. పరిశోధనలకు నిధులను సమకూర్చే ఏ ప్రభుత్వ సంస్థ అయినా ముందుగా ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తుందని, ఆ ప్రతిపాదన చేసిన వ్యక్తి ఏమి చదివారు, ఎన్ని పరిశోధనా పత్రాలను ప్రచురించాడు వంటివన్నీ పరిశీలించాకే ప్రజెంటేషన్ కోసం ఆహ్వానిస్తామన్నారు. ప్రస్తుతం బయోటెక్నాలజీ అనేది అంతర్ విభాగ అంశంగా పరిణమించిందని, బయో ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు ఇంజనీరింగ్ విభాగాల సహకారం కూడా అవశ్యమని చెప్పారు.పరిశోధనా ప్రాజెక్టులను రూపొందించడానికి ఆయా విద్యా సంస్థలలో సొంత యంత్రాంగం ఉండాలని, ఆలోచనలను ప్రేరేపించే సమావేశాలను తరచుగా నిర్వహించాలని, అంతర్ విభాగ అధ్యాపకుల మధ్య చర్చలు, సూచనలు, సలహాలు తీసుకోవాలని డాక్టర్ అస్లాం సూచించారు.తొలుత, గీతం పరిశోధన-అభివృద్ధి విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గణపతి అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేయగా, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. గీతమ్ లోని వివిధ విభాగాలకు చెందిన పరిశోధనలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న అధ్యాపకులు పలువురు ఈ ముఖాముఖిలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

దళితులను అవమానించిన నిందితులను అరెస్టు చేయాలి



నవతెలంగాణ-జగదేవపూర్

తిమ్మాపూర్ దళితులను అంటరానితనానికి గురి చేసి అవమానించిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని జిల్లా పోలీస్ కమిషనర్ శ్వేతను జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కూమార్ ఆదేశించారు. అవమానానికి గురైన తిమ్మాపూర్ దళితులు డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అధ్వర్యంలో మంగళవారం జాతీయ ఎస్సీ కమిషన్‌ను హైదరాబాదులో కలిసి ఘటన వివరాలతో ఫిర్యాదు చేశారు. త్వరలో తిమ్మాపూర్‌ను జాతీయ ఎస్సీ కమిషన్ వైస్ చైర్మెన్ పర్యటిస్తారని డైరెక్టర్ తెలిపారు. కాగా గ్రామస్తులందరికి కటింగ్ చేసే షాపులో తమకు కటింగ్, షేవింగ్ చేయకుండా దళిత వాడలో చెట్ల కింద చేస్తూ.. కుల వివక్ష, అంటరానితనం పాటిస్తున్నారని కమిషన్‌కు బాధిత దళితులు వివరించారు. వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించే విధంగా జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్లను ఆదేశించాలని ఎస్సీ, కమిషన్‌లలో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా హనుమన్ గుడిలోకి దళితులను రానివ్వకపోవడం, గత నెల జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో చెరువుల పండుగలో దళితులు కూరగాయలు కోయనీకుండా అవమానించారని వివరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ దళిత నాయకులు నర్సింలు, కనకరాజు,అశోక్,శ్రీ కాంత్, మహేందర్, కర్ణాకర్, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

బాబు డైరెక్షన్.. రేవంత్ యాక్షన్



నవతెలంగాణ-గజ్వేల్

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారని తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్ ఆరోపించారు. మంగళవారం సీఎం మినీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలోకి రేవంత్‌రెడ్డి చేరి పీసీసీ అధ్యక్షుడైనా.. చంద్రబాబు పాలసీని, ఆయన ఇచ్చిన డైరెక్షన్‌ను కాంగ్రెస్‌లో అమలు చేయడంలో ముందుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విద్యుత్తు, నీళ్ల, నియమకాలతోనేనని రేవంత్ రెడ్డి మర్చిపోయి.. మతిస్థితం లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. రైతు సంక్షేమానికి గుండెకాయ కరెంటు అని.. అందుకే ఎంత బడ్జెట్ అయినా కేటాయించి రైతులకు సీఎం కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారన్నారు. అలాంటిది రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందని వ్యవసాయం మీద అవగాహన లేకుండా.. రేవంత్‌రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు. కాగా నేడు(బుధవారం) గజ్వేల్ నియోజకవర్గంలో 175 గ్రామపంచాయతీలో పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని వారు పిలుపునిచ్చారు సర్పంచులు ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. అన్ని మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల పరిషత్ ఉపాధ్యక్షులు దేవీ రవీందర్, సర్పంచ్ బాలచంద్రం, నాయకులు విరాసత్, నవాజ్ మేరా, హైమద్ తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

నిర్ణీత సమయంలో వేతనాలు చెల్లించాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సిద్దిపేట డివిజనల్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం యూనియన్ అధ్యక్షులు చంద్రారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్‌లు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎలాంటి ఆటంకం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా జరగడానికి వివిధ స్థాయిలో కష్టపడి శ్రమిస్తున్న విద్యుత్ అధికారులకు సకాలంలో వేతనాలు అందించండా ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. నిరంతరం మానసికంగా, శారీరకంగా శ్రమకోర్చి పనిచేసినా.. వేతనాల కోసం రోజుల తరబడి ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతం రాకపోవడంతో.. వేతనం మీదే ఆధార పడిన వారు ఈఎంఐలు, చిట్టీలు లాంటివి చెల్లించడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాబట్టి వారికి ఒకటో తేదీ లోపే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిఎడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆర్ అశోక్, జిల్లా కోశాధికారి నాగేందర్ రెడ్డి, సిద్దిపేట డివిజన్ అధ్యక్షులు భాస్కర్, డివిజన్ కోశాధికారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక వాడల్లో పర్యటించిన ఎన్జీటీ బృందం

- రసాయన వ్యర్థ జలాల సేకరణ



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

జిన్నారం మండలంలోని కాజిపల్లి, గడ్డపోతారం పారిశ్రామికవాడలో ఎన్‌జిటి (నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్) బృందం సభ్యులు మంగళవారం పర్యటించారు. ఈ సంద ర్భంగా గడ్డపోతారం పారిశ్రామికవాడలోని జిల్లేల వాగు పరిశీలించారు. వర్షం ముసుగులో పరిశ్రమ యజమాన్యాలు విచ్చలవిడిగా రసాయన వ్యర్థ జలాలను బహిరంగ ప్రదేశాల్లోకి విడుదల చేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు పారిశ్రామిక వాడల్లోని ఎస్ఎంఎస్ రాంకీ ,నోష్ ల్యాబ్ పరిశ్రమల నుంచి విడుదల చేస్తున్న రసాయన వ్యర్థ జలాల శాంపిల్స్‌ను సేకరించారు. రిపోర్టు ఆధారంగా పరిశ్రమలపై చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కాగా పారిశ్రామిక వాడలో భూగర్భ జలాలు రసాయన పరిశ్రమల కాటుకు గురవుతున్నాయని స్థానికులు అధికారులకు విన్నవించారు. వర్షాలు కురిసినప్పుడల్లా ఇదో తంతుగా మారిందని స్థానికులు వాపోయారు. ఇక్కడి ప్రజల జీవన స్థితిగతులు ఆందోళనకరంగా మారుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం, కాజిపల్లి ఎంపీటీసీ భార్గవ్, ఉపసర్పంచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం ప్రకటించిన తర్వాతే భూ సర్వే చేయాలి

- రెడ్డిపల్లి వద్ద బాధిత రైతుల ధర్నా



నవతెలంగాణ-నర్సాపూర్

రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ప్రకటించిన తర్వాతే భూ సర్వే చేయాలని డిమాండ్ చేస్తూ రెడ్డిపల్లి గేటు వద్ద హైదరాబాద్-మెదక్ జాతీయ రహదారిపై బాధిత రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న సీఐ షేక్ లాల్ మదర్, ఎస్సై శివ కుమార్‌లు ఘటనా స్థలానికి ధర్నా విరమించాలని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అధికా రులు వచ్చి తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చేం తవరకు అక్కడి నుంచి కదిలేది లేదని వారు రోడ్డుపై బైఠా యించారు. దీంతో అధికారులతో మాట్లాడి న్యాయం జరిగే విధంగా చూస్తానని సీఐ షేక్ లాల్ మదర్ రైతులకు, కాంగ్రెస్ నాయకులకు నచ్చి చెప్పడంతో ధర్నా విరమిం చారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఆంజనే యులు గౌడ్ మాట్లాడుతూ.. రీజినల్ రింగ్‌రోడ్‌లో రెడ్డిపల్లి, చిన్న చింతకుంట, తదితర గ్రామాలకు చెందిన రైతుల భూములు పోతున్నాయన్నారు. అయితే ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ వాటిలో నుంచి వేయకుండా వ్యవసాయానికి అనుకూలమైన విలువైన భూముల నుంచే రింగురోడ్డు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులకు భూములకు బదులుగా భూములు ఇవ్వాలన్నారు. బాధితులకు న్యాయం చేయాలని సంవత్సర కాలంగా పోరాటాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. రీజినల్ రింగ్‌రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం జరిగెంత వరకు రైతుల పక్షాన కాంగ్రెస్ పార్టీ అండగా ఉండి పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రామా గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్ ,నర్సాపూర్ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు అజ్మత్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు నరేష్, కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలో పాల్గొనకుండా చేసే చర్యలు మానుకోవాలి

- ఎన్ని ప్రలోభాలు,వత్తిడి పెట్టినా కార్మికులు లెక్కచేయొద్దు
- వ్యకాస జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో
- పంచాయతీ కార్మికులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి
- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బాల్ నర్సయ్య






నవతెలంగాణ-చేర్యాల, కొండపాక

సమస్యలను పరిష్కారం కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుంటే.. కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, అధికారులు గ్రామపంచాయతీ కార్మికులను సమ్మెలో పాల్గొనకుండా చేస్తున్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి వెంకట మావో ఆరోపించారు. చేర్యాల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మె మంగళవారం ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్న కార్మికులకు వెంకట మావో సంఘీభావం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్మికుల అకౌంట్లో వేతనాలు జమ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా కొండపాక ఎంపీడీఓ కార్యాలయం నుంచి కొండపాక అంబేద్కర్ విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించి.. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయా సమ్మెలో వారు మాట్లాడుతూ.. 'అంతా నువ్వే చేస్తున్నావ్' అనే సూటిపోటి మాటలు మాట్లాడుతూ.. అమాయక కార్మికులను రకరకాల ప్రలోభాలు చూపి సమ్మెలోకి రానీయకుండా చేస్తుండడం సరికాదని దీనిని వెంటనే మానుకోవాలన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిశీలించి అన్ని డిమా ండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు కేసీఆర్ పాలనలో వెట్టి చాకిరికి గురి అవుతున్నారన్నారని ఆరోపించారు. పనిచేస్తున్న కార్మిక ఎలలో బడుగు బలహీన అట్టడుగు వర్గాలకు చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభు త్వం వీరికి ప్రత్యేక బడ్జెట్ను కేటాయించి కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి డిమాండ్లను పరిష్కరించే వరకు గ్రామపంచాయతీ కార్మికులు అందరూ ఐక్యంగా, సంఘటితంగా సమ్మెను జయప్రదం చేయాలని, ఎవరు ఎన్ని ప్రలోభాలు, ఒత్తిడులు కల్పించినా లెక్కచేయొద్దని సమ్మె చేసే హక్కు మనకు రాజ్యాంగం కల్పించిందన్నారు. రాజ్యాంగబద్ధంగా చేస్తున్న సమ్మెకు అందరూ సహకరించాలని కోరారు. న్యాయ మైన డిమాండ్లలో భాగంగా మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయడం, కనీస వేతనాలను అమలు చేయడం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం, నెలనెలా వేతనాలు చెల్లించడం, ఇతరత్రా డిమాండ్లన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించా లన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా చేర్యాలలో వ్యవసాయ కార్మిక సంఘం చేర్యాల పట్టణ కార్యదర్శి బోయిని మల్లేశం, గ్రామపంచాయతీ కార్మిక నాయకులు మనోజ్ కుమార్, పంతం రమేష్, సాయి, శ్రీనివాస్, కొండపాకలో మర్యుక్ పోశయ్య, ఆరుట్ల నర్సింలు, జాలిగామ ప్రభాకర్, భోగి సాయికుమార్, రవి, నవీన్, బుడత గోపాల్,లచ్చవ్వ, పడిగె ఎల్లి కిన్నెర కళ, కొమ్ము నరసింహులు,లక్ష్మణ్,శ్రీధర్, విజయ్, ఐలయ్య, నరసవ్వ నర్సింలు,రాజవ్వ, లచ్చవ్వ, లక్ష్మి,నాగవ్వ, నరహరి, మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

చేర్యాలలో సమ్మెకు సీపీఐ సంఘీభావం..

గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరి ష్కారం కోసం చేస్తున్న సమ్మెకు సీపీఐ సంఘీభావం తెలి పింది. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, జిల్లా నాయకుడు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



బోనాలతో పల్లెల్లో వెల్లివిరుస్తున్న ఆధ్యాత్మికత

నవతెలంగాణ-పటాన్‌చెరు

బోనాల మహోత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మికతతోపాటు ఆహ్లాదకర వాతావరణం చోటు చేసుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. పటాన్‌చెరు మండలం పెదకంజర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల మహోత్సవానికి నీలం మధు ముదిరాజ్ హాజరయ్యారు. కాగా ఆయనకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్లను నీలం మధు ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాల ఉత్సవ నిర్వాహకులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఎన్ఎంఆర్ యువసేన ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలోని గ్రామ ప్రజలకు చేరువలోనే ఉంటానని మధు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,రమేష్,రాజు, సత్యా నారాయణ, ముత్యాలు, శ్రీనివాస్,జీ సత్యా నారాయణ, నాగభూషణం, లక్ష్మి నారాయణ, శ్రీశైలం, బల రాం, భాస్కర్, నరేష్, శేఖర్, నిరంజన్, రాజు, భాస్కర్, గ్రామ పెద్దలు, ప్రజలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.


బీమాతో కార్యకర్తల కుటుంబాలకు భరోసా



నవతెలంగాణ-కోహిర్

కార్యకర్తలందరికీ బీమా కల్పించి వారి కుటుంబాల్లో బీఆర్ఎస్.. ఓ భరోసా నింపిందని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. మండలంలోని బిలాల్ పూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అవుషా మల్లేశం రెండు నెలల క్రితం మృతి చెందాడు. మృతునికి పార్టీ సభ్యత్వం ఉండడంతో.. రూ.2లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. అనంతరం బిలాల్‌పూర్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి.. అక్కడి సమస్యలను పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే మధ్యాహ్న భోజనం, వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ నర్సింలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరసింహులు, యాదవ్, గ్రామ ఉప సర్పంచ్ శైలజ నర్సిములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



2

సంగారెడ్డి

బుధవారం 12 జులై 2023

ప్రజా సేవకులకు ఎక్కడైనా సముచిత స్థానం దక్కుతుంది

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రజలకు అందుబాటులో ఉండి.. సేవలు అందించే వారికి ఎక్కడైనా సమ్మచిత స్థానం లభిస్తుందని ఎంపీ బీబీ పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో బిబి పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాలువాతో సత్కరించి.. శుభాకాంక్షలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుంటూ ముందుకు సాగుతున్నందున.. ప్రభుత్వం గుర్తించి సముచిత స్థానం కల్పించిందని ఎంపీ అన్నారు. మునుముందు కూడా ఇదే విధానాన్ని కొనసాగించి అందరి మన్ననలు పొందాలని తన్వీర్‌ను దీవించారు.



ఎమ్మెల్యేకు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



నవతెలంగాణ-న్యాల్‌కల్

సమస్యల పరిష్కారానికి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో న్యాల్‌కల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎమ్మెల్యే కె.మాణిక్‌రావుకు వినతి పత్రం అందజేశారు. తమను ఎఫ్‌టీఈలుగా గుర్తించి, వేతనాలు పెంచాలని ఈ వినతిపత్రాలు అందజేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు జగనాథ్ రెడ్డి, సుకుమార్, విట్టల్, శ్రీమాన్ తదితరులు ఉన్నారు.

ఈవీఎంల పై ఓటర్లకు అవగాహన

నవతెలంగాణ-పటాన్‌చెరు

పూర్తిస్థాయిలో ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రతి నియోజకవర్గంలో ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నట్టు సంగారెడ్డి ఆర్డీవో సిహెచ్ రవీందర్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మంగ ళవారం ఈవీఎం మిషన్ పనితీరుతోపాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానిక ఓటర్లకు ఈవీఎం మిషన్ల పని తీరుపై.. ఓటు వేసిన తర్వాత తన ఓటు తను వేసిన అభ్యర్థి కే పడిందా లేదా అని చూసుకునే విధంగా మిషన్ ల పనితీరు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పర్మినెంట్‌గా ఒక ఈవీఎంను ఉంచటంతో పాటు ప్రతి మండలంలో ఒక మొబైల్ వాహనంతో ఈవీఎంలపై ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూపాల్ రెడ్డిని మాజీ జెడ్పీటీసీ, కౌన్సిలర్లు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డిని జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి, బొల్లారం పురపాలక సంఘం కౌన్సిలర్లు మంగళ వారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికపై హర్షం వ్యక్తం చేస్తూ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లారం పురపాలక సంఘం కౌన్సిలర్లు గుండ్ల సుజాత మహేందర్ రెడ్డి, వి.వేణు పాల్ రెడ్డి,బి సంధ్య జైపాల్ రెడ్డి, రత్నం, బీరప్ప యాదవ్, ప్రభు, సతీష్, నాయకులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలికి నివాళ్లర్పించిన రోషన్ రెడ్డి



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన సంగగోని సంగగౌడ్ తల్లి మంగళవారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి తనయులు రాష్ట్ర బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మహారెడ్డి రోషన్ రెడ్డి మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యాన్ని అందించారు. ఆయనతో పాటు స్థానిక ఎంపీటీసీ సంగప్ప, సర్పంచ్ పెరుమాండ్ల లచవ్వ, బాలయ్య, స్థానిక నాయకులు ఉన్నారు.

స్వీపర్ కం స్కావెంజర్ ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-రాయికోడ్

స్వీపర్ కం స్కావెంజర్ ఉద్యోగానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ దీపిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉద్యోగానికి మహిళలు మాత్రమే అర్హులన్నారు. ఒక పోస్టు ఖాళీగా ఉన్నదన్నారు. అభ్యర్థులు 7వ తరగతి చదివిన వారై ఉండాలన్నారు. వయస్సు 18 నుంచి 45 ఏండ్లు ఉండాలన్నారు. ఆసక్తి గల వారు దరఖాస్తు చేసిన ఫారాలను నేరుగా విద్యాలయంలో సమర్పించాలన్నారు.

బాధిత కుటుంబానికి చంటి రాహుల్ కిరణ్ పరామర్శ



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్ద గోపురం గ్రామానికి చెందిన పృథ్వి, ప్రసాద్‌ల మాతృమూర్తి జోగు నాగమ్మ మంగళ వారం మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చంటి రాహుల్ కిరణ్ గ్రామానికి చేరుకొని జోగు నాగమ్మ అంత్యక్రియలో పాల్గొన్నారు. ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు బీఆర్ఎస్ మండల పార్టీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు ఆనంద్ రావు, బీఆర్ ఎస్ నాయకులు భాగన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

ఉపాధ్యాయులు విద్యా ప్రమాణాల పెంచేందుకు కృషి చేయాలని మునిపల్లి మండల విద్యాధికారి దశరథ్ సూచించారు. మునిపల్లి మండలంలో ఇటీవల నూ తనంగా ప్రారంభించిన మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలను నోడల్ అధికారి కృష్ణయ్యతో కలిసి ఆయన మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. అక్కడి విద్యార్థుల్లో కనీస సామర్థ్యాల సాధన విషయంలో ప్రగతిని పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అఖిల భారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా వినాయక్ పవర్



నవతెలంగాణ-జహీరాబాద్

అఖిలభారత గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా వినాయక్ పవార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు జాతీయ అధ్యక్షులు వెంకన్న తెలిపారు. అఖిల భారత గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో బీహెచ్‌ఈఎల్ న్యూ ఎంఐజి బంజారా భవన్‌లో మంగళవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన్ను ఏకగ్రీవంగా నిర్ణయించినట్టు తెలిపారు. అనంతరం వినాయక్ పవర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు రాఘవన్, పీకల, సురేష్, అఖిలేష్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు మండల స్థాయి నాయకులందరి చొరవతో తనను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. ఈ సందర్భంగా సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులకు ఎక్కడ ఏ సమస్య వచ్చినా తక్షణమే స్పందించి.. పరిష్కారానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు.

మత్స్యశాఖ భవన నిర్మాణానికి సాయం



నవతెలంగాణ-జిన్నారం

ఉట్ల గ్రామంలో నిర్మిస్తున్న మత్స్య శాఖ భవనానికి ఖాజీపల్లి వార్డ్ మెంబర్ చిరుమని సురేష్ ముదిరాజ్ 50 సిమెంట్ బస్తాలు విరాళంగా అందించినట్టు సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ ముదిరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా సాయం అందించిన సురేష్ ముదిరాజుకు మహేష్ ఆధ్వర్యంలో ఉట్ల మత్స్యశాఖ నాయకులు బొగురు సత్యనారాయణ, వీరబోయిన సాయికుమార్, పూజారి శ్రీనివాస్,నాగరాజు, మండల నాయకులు అంతయ్య, భవాని అశోక్, పంబళ గణేష్ తదితర బృందం సన్మానించింది. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు మత్స్య శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.

జనాభాను నియంత్రించకపోతే అనార్థాలే



నవతెలంగాణ-సంగారెడ్డి

రోజురోజుకూ పెరిగిపోతున్న జనాభాను నియంత్రించకపోతే అన్నీ అనార్థాలే జరుగుతాయని జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి జిల్లా ఆసుపత్రి వరకు జరిగిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వీరారెడ్డి మాట్లాడుతూ.. జనాభాను నియంత్రించకపోతే.. ఆహారం, ఆవాసం, ఆరోగ్యం, విద్య, ఉపాధి మొదలగు ప్రజా అవసరాలన్నీ కూడా కొరతకు గురి అవుతాయన్నారు. జనాభాను స్థిరీకరించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇందుకుగాను ఆశా కార్యకర్తలు వైద్య ఆరోగ్య సిబ్బంది ప్రజా సంఘాలు మహిళా సంఘాలు ముందుకు రావాలని కోరారు. ముఖ్యంగా పురుషులు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకోవాలన్నారు. కోతలేని కుట్టు లేని నో స్కాల్పెల్ వ్యాసక్టమి ప్రోత్సహించాలన్నారు. సంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్ర సగటులో పాలు పంచుకుంటుందని ఈ సందర్భంగా ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. గాయత్రీ దేవి మాట్లాడుతూ.. జిల్లాలో అంతర ఇంజక్షన్ కాపర్ టీ ద్వారా తాత్కాలిక పద్ధతిని మహిళల కొరకు విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పిస్తున్నామన్నారు. అంతేకాకుండా మాల ఎన్ ఛాయా లాంటి నోటి మాత్రలు కూడా పంపిణీ చేస్తున్నామన్నారు. పురుషుల కొరకు కండోమ్ ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాలోని అన్ని డివిజన్లో కుటుంబ నియంత్రణ శిబిరాలను ఏర్పాటు చేయుచున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబనియంత్రణలో ఉత్తమ సేవలు అందించిన వైద్య ఆరోగ్య సిబ్బందికి అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్టాటస్టికల్ ఆఫీసర్ శ్రీనివాస్ బాజీ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌ఓ డాక్టర్ నాగ నిర్మల, మాస్ మీడియా అధికారి ప్రసాద్, వీరకుమార్, డిపిహెచ్ఎన్ఓ సుందరి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీరాం, సుధాకర్, ఇతర కార్యాలయ సిబ్బంది, అంబేద్కర్ పారామెడికల్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి ఆసరా.. ప్రతీ గడపకి సంక్షేమం

- శరవేగంగా దళిత బంధు, బీసీ బందు, గృహ లక్ష్మి పథకాల లబ్ధిదారుల ఎంపిక
- నియోజకవర్గ స్థాయి సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్వరాష్ట్రంలో సబ్బండ వర్గాలకు భరోసాను అందిస్తూ ప్రతి పేదవాడి ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా 'ఇంట్లో సంక్షేమం.. ఇంటి ముంగిట అభివృద్ధే లక్ష్యం'తో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటానచెరు పట్టణంలోని జిఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో ఎమ్మెల్యే అధ్యక్షతన నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాబోయే మూడు నెలల్లో దళిత బంధు, బీసీ బందు, గృహలక్ష్మి, అర్హులైన నిరుపేదలకు 75 గజాల ఇళ్ల స్థలం పథకాలను పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందజేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతను పాటిస్తూ, చివరి లబ్ధిదారుడికి సైతం పథకాలు అందించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. దళితుల బంధు రెండో విడతగా నియోజకవర్గానికి 1100 యూనిట్లు మంజూరయ్యాయన్నారు. పటాన్‌చెరు నియోజ కవర్గ పరిధిలో నాలుగు మండలాలు, మూడు మున్సిపాల్టీలు, మూడు కార్పొరేటర్ల డివిజన్లకు వందమంది లబ్ధిదారుల చొప్పున అర్హులను ఎంపిక చేస్తారన్నారు. బీసీబంధులో పటాన్ చెరు నియోజకవర్గ వ్యాప్తంగా 1722 మందిని అర్హులుగా గుర్తించారన్నారు. నియోజకవర్గ పరిధిలోని మూడు వేల మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం ద్వారా లబ్ధి జరగనుందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం వ్యాప్తంగా 40 వేలకు పైగా రెండు పడక గదుల ఇల్లు నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. వీటిలో పదిశాతం స్థానికులకే కేటాయిస్తామన్నారు. వీటితోపాటు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన యువతి యువకులకు సొంత నిధులచే ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందించనున్నట్టు ఎమ్మెల్యే ప్రకటించారు. యువతి యువకులు తమ ధ్రువీకరణ పత్రాలతో స్థానిక ప్రజా ప్రతినిధులకు తమ దరఖాస్తును అందించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ప్రతి ఒక్కరిని అతి త్వరలో సన్మానించుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ వచ్చేలోపు ప్రతి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ ప్రభాకర్, డిఆర్డిఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో రవీందర్ రెడ్డి, బీసీ కార్పొరేషన్ ఈడీ జగదీష్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ చారి, జెడ్పిటిసిలు సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు లలిత సోమిరెడ్డి, పాండురంగారెడ్డి, కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నగేష్, మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కురుమ సంఘ భవనానికి నిధులు మంజూరు చేయండి



నవతెలంగాణ-రాయికోడ్

తమ గ్రామంలోని గొల్ల కురుమ సంఘం భవన నిర్మాణానికి పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని జంబిగి కే గ్రామ గొల్ల కురుమ సంఘం సభ్యులు మంగళవారం ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గొల్ల కురుమ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. తమ గ్రామంలోని కురుమ సంఘం స్థలానికి పట్ట సర్టిఫికెట్ కూడా ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని.. త్వరలోనే కురుమ సంఘం స్థలానికి పట్ట సర్టిఫికెట్, భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు కె శ్రీనివాసరెడ్డి, గ్రామ ఇన్చార్జి సర్పంచ్ వోగ్గు విట్టమ్మ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రత్నారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తిరుమల శ్రీకాంత్, వోగ్గు రమేష్, జి పీరుగొండ, ఒగ్గు మాణిక్ గోండ, వోగ్గూ మల్గొండ, విఠల్, కే.మల్లన్న, ఎస్ హన్మగొండ, గొర్రె కాపరుల సంఘం గ్రామాధ్యక్షులు ఎన్ అంజన్న తదితరులు పాల్గొన్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు



నవతెలంగాణ-జిన్నారం

గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే జాతరలు, బోనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకలని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండల పరిధిలోని ఇమామ్‌నగర్, రాళ్ల కత్వ గ్రామాలలో నిర్వహించిన అమ్మవార్ల బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనం తరం ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆలయ కమిటీ నిర్వాహకులు ఎమ్మెల్యే జీఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. తదనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. గ్రామదేవతల కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్, ఎంపీటీసీ స్వాతి ప్రభాకర్ రెడ్డి, సోలక్పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ నల్లగండ్ల గోపాల్ రెడ్డి, ఊట్ల సర్పంచ్ ఆంజనేయులు శాంతవర్మ రెడ్డి, రామకృష్ణ, ఇమామ్‌నగర్ నారాయణ పార్టీ మండలాధ్యక్షులు రాజేష్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పాలక వర్గాలపై పోరాటాలకు సిద్ధమవ్వాలి

- 15 ఏండ్లుగా కనీస వేతనాలు సవరించకుండా కార్మికులకు అన్యాయం
- పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.26వేల కనీసవేతనమివ్వాలి
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్‌కుమార్



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు గత 15 ఏండ్లుగా కనీస వేతనాలు సవరించకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న పాలకవర్గాలపై పోరాటాలకు సిద్ధమవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్మికుల సమస్యలపై మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సదాశివపేట అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కోటి మందికి పైగా ఉన్న కార్మికుల జీతభత్యాలు పెంచకపోవడం పాలక వర్గాలకు సిగ్గుచేటు అన్నారు. ప్రతీ ఐదేండ్లకొకసారి కనీస వేతనాల జీవోలు సవరించాలని నిబంధన ఉన్నప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం సవరించకపోవడం సరికాదన్నారు. ప్రయివేటు పరిశ్రమల యజమాన్యం కార్మికులతో 12 గంటలు పని చేయించుకుంటూ కార్మికులపై తీవ్ర భారాన్ని పెడుతూ, కోట్లాది రూపాయలు ఆర్జిస్తున్నాయన్నారు. కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం మార్చిందన్నారు. 8 గంటల పని విధానాన్ని తీసేసి పన్నెండు గంటల పదవి విధానం తీసుకరావాలని ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడి పరిశ్రమల్లో పనిచేస్తున్న వారికి చాలీచాలనీ వేతనాలను ఇస్తున్నారన్నారు. ఈఎస్ఐ పిఎఫ్, సెలవులు, బోనస్, గ్రాట్యూటీ ఇతర చట్టబద్ధమైన సౌకర్యాలు సరిగా అమలు కావడం లేదన్నారు. కాబట్టి కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం, కనీస వేతనాలు అమలు కోసం ఈనెల 14న కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారని.. కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు నీలం మల్లేశం రవికుమార్, రమేష్ రెడ్డి, మహేష్, శేఖర్, శ్రీనివాస్, నర్సింలు పాల్గొన్నారు.

ర్యాగింగ్ చట్టరిత్యా నేరం..



నవతెలంగాణ-సంగారెడ్డి

ర్యాగింగ్ అనేది చట్టరిత్య నేరం అని ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఎం.రమణ కుమార్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ ర్యాగింగ్ సెన్సిటైజేషన్ కార్యక్రమంలో భాగంగా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ర్యాగింగ్ అనేది నేరవని.. ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, ఇతరులను ఇబ్బందులకు గురిచేస్తూన్నారన్నారు. అలాంటి వారి సమాచారాన్ని నిర్భయంగా జిల్లా పోలీస్ షీ-టీం (నెంబర్: 8712 656772)కు లేదా డైల్ 100 కు పిర్యాదు చేసినట్లైతే వారిపై చట్టరిత్య తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు మొదటగా మనం చదువుకోవడానికి వస్తున్నాం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, అనవసర సరదాలకు పోయి కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల నుండి డా.వాణి, ప్రిన్సిపాల్, డా.అనిల్‌కుమార్, సూపరింటెండెంట్, డా.ప్రభాకర్ వైస్ ప్రిన్సిపల్, సుధామాధురి వైస్ ప్రిన్సిపల్, సంగారెడ్డి డీఎస్పీ రవీంద్రారెడ్డి, మెడికల్ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీకి కలెక్టర్ క్యాంప్ కార్యాలయం అప్పగింత



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పట్టణంలో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని జిహెచ్ఎంసీ అధికారులకు అప్పగించారు. ఎన్నో ఏండ్లుగా రామచంద్రాపురం పట్టణంలో ఉన్న కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని స్థానిక కార్యక్రమాల కోసం జిహెచ్ఎంసీకి అప్పగించాలని స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్ గతంలో మంత్రి హరీశ్‌రావు, ఉన్నతాధికారులకు విన్నవించారు. దానికి స్పందించి మంగళవారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో ఆర్డీవో రవీందర్ రెడ్డి జిహెచ్ఎంసీ అధికారులకు అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా నిరుపయోగంగా ఉన్న కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని జీహెచ్ఎంసీకి అప్పజెప్ప డానికి కృషి చేసిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి ,రాష్ట్ర ఆర్థిక కమిషన్ చైర్మెన్ భూపాల్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. అప్పగించిన కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని త్వరలో ఆధునీ కరించి వాడుకలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్ బాలయ్య, తహసీల్దార్ జయరాం, ఆర్ఐ శ్రీకాంత్ నాయకులు చంద్రశేఖర్ గుప్త, జగన్నాథ్‌రెడ్డి, వాసుదేవ్, మల్లేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల రక్షణ చట్టం కోసం పోస్ట్‌కార్డ్ ఉద్యమం



నవతెలంగాణ-సంగారెడ్డి

న్యాయవాదుల రక్షణ చట్టం కోసం చేపట్టిన పోస్ట్‌కార్డు ఉద్యమం మూడోరోజైన మంగళవారం కూడా విజయవంతమైంది. సంగారెడ్డి జిల్లా కోర్టులోని బార్ అసోసియేషన్‌లో మంగళవారం కొనసాగిన పోస్ట్‌కార్డ్ ఉద్యమంలో న్యాయ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని దేశ ప్రధానమంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రికి న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరుతూ పోస్ట్‌కార్డ్‌ల ద్వారా విజ్ఞప్తులు పంపారు. ఈ పోస్ట్‌కార్డ్ ఉద్యమాన్ని విజయవంతం చేసిన న్యాయ వాదులకు అందరికీ ఉద్యమకారులు, న్యాయవాది మహ మ్మద్ నిజామోద్దీన్ రషీద్ హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా ప్రతీ న్యాయవాది ప్రోత్సహం ఉంటే ఈ ఉద్యమం విజయవంతం అవుతు ందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అశోక్ నాగ్‌శెట్టి, ఖాజా హర్షదుద్దీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి





నవతెలంగాణ-రాయికోడ్, కొండాపూర్

పంచాయతీ కార్మికులను పర్మనెంట్ చేయాలని సీఐటీయూ రాయికోడ్ మండల కన్వీనర్ దశరథ, కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రమైన రాయికోడ్‌లో అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండాన్ని అందజేయగా.. కొండాపూర్‌లో చెవిలో పువ్వు పెట్టుకుని ఆరో రోజు సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం దశరథ, బాబురావు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. పిఆర్సిలో నిర్ణయించిన మినిమం బేసిక్‌ను వేతనంగా చెల్లించాలని, ఆ లోపు జీవో నెంబర్ 60 ప్రకారం స్లీపర్లకు రూ.15,600, బిల్ కలెక్టర్, కారోబార్లకు రూ.19,500, కంప్యూటర్ ఆపరేటర్లకు రూ.22,500 వేతన ం ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక గ్రాంటును కేటాయించాలన్నారు. 2011 జనాభా ప్రాతిపదికన కాకుండా.. పరిసర ప్రతిపాదికన పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచాలన్నారు. జీవో నెంబర్ 51 ను అనుసరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. కారోబార్ బిల్ కలెక్టర్లు స్పెషల్ స్టేటస్ కల్పించాలన్నారు. ఆయా సమస్యలను త్వరగా పరిష్కరించి.. పంచా యతీ కార్మికులకు న్యాయం చేయాలన్నారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాయికోడ్‌లో పంచాయతీ జిల్లా కార్యదర్శి సత్తయ్య, అశోక్, బిచ్చయ్య నరసింహులు, నాగేందర్, సత్యమ్మ, బాలమ్మ, కొండాపూర్‌లో గ్రామపంచాయతీ యూనియన్ కొండాపూర్ మండలాధ్యక్షులు, వెంకయ్య, ఉపాధ్యక్షులు, సంజీవులు,శ్రీనివాస్, సహాయ కార్యదర్శి భాస్కర్, మోహన్, సుశీల, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో సమస్యలు పరిష్కారం కావడం లేదని..

సర్పంచ్‌లు, ఎంపీటీసీల గైర్హాజరు

- అధికారులు కూడా డుమ్మా కొట్టడంతో మండిపడిన ఎంపీపీ
- తూతూ మంత్రంగా సమావేశం కొనసాగింపు



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిషత్ సర్వసభ్య సమావేశాల్లో వివిధ శాఖల అధికారులు రాకపోవడంతో.. గ్రామాల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపిస్తూ పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు సర్వసభ్య సమావేశానికి గైర్హాజరు అయ్యారు. వచ్చిన కొంతమందితోనే సభ నడుస్తుండగా.. కొందరు అధికారుల తమ శాఖ వివరాలు వెల్లడించగానే సభ నుంచి బయటికి వెళ్లారు. దీంతో సభ మొత్తం ఖాళీ అవ్వగా సభాధ్యక్షులు మండిపడ్డారు. అధికారుల తీరును తప్పు బట్టారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. ఎంపీటీసీలు, సర్పంచ్‌లు చొరవ తీసుకుని గ్రామాల్లో వివిధ కుల సంఘాలకు పంచాయతీ గ్రామ కంఠంలో గానీ, ప్రభుత్వ స్థలంలో గానీ రెవెన్యూ అధికారుల సహకారంతో స్థలం కేటాయించాలన్నారు. గృహలక్ష్మి పథకం కింద సొంత స్థలం కలిగి ఉన్నవారు సర్టిఫికెట్ పొందడానికి రెవెన్యూ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం ఎంపీపీ సద్ది ప్రవీణ మాట్లాడుతూ.. మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఉందని ముందస్తుగా అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ గైర్హాజరు కావడం సమంజసం కాదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు వాళ్ల ప్రసంగం పూర్తికాగానే సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. అయితే సంబంధిత శాఖల సమస్యలపై జెడ్పీటీసీ కుమార్ గౌడ్, సభాధ్యక్షురాలుగా తాను మాట్లాడినప్పుడు సభ పూర్తిగా ఖాళీ కావడంతో ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయమై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి పటాన్చెరులో ఏర్పాటుచేసిన సభకు హాజరై నియోజకవర్గంలో ప్రతి గ్రామ పంచాయతీకి రూ.15 లక్షలు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. వర్షాలు కురవగానే వర్షం నీటితో పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలను వదిలే అనార్, సాయి మెన్ ల్యాబ్, క్లీన్ మెంట్, రక్షిత, తదితర పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పిసిపి అధికారి ఈఈ కుమార్‌కు ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మండలంలో రైతుబంధు ద్వారా 7121 మంది, రైతుబీమా ద్వారా 19 మంది లబ్ధి పొందారన్నారు. హార్టికల్చర్ అధికారి శైలజ మాట్లాడుతూ టమాటా, వంకాయ, పచ్చిమిర్చి, సబ్సిడీలో మొక్కలు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలో ఆధార్ కేంద్రాన్ని వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు సభ దృష్టికి తీసుకురాగా.. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి అర్హులైన లబ్ధిదారులు ఆధార్ కేంద్రం మంజూరు కావాలని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, పద్మ కొండల్‌రెడ్డి, ఎంపిటిసి సురభి నాగేందర్ గౌడ్, మద్ది మల్లమ్మ, లక్ష్మి, బుద్దుల పార్వతమ్మ, సర్పంచ్‌లు మేడిపల్లి మురళి, అభిశెట్టి రాజశేఖర్, నరసింహారెడ్డి, కంచర్ల శ్రీనివాస్, దోమడుగు శంకర్, గడ్డం హనుమంత్ రెడ్డి, వాసవి, శ్యామల దామోదర్ రెడ్డి, ఏఈ పిఆర్ మల్లేశం, పశు వైద్యాధికారిని డాక్టర్ అరుణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మధుకర్, డాక్టర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు

3
నవతెలంగాణ
మెదక్
బుధవారం 12 జూలై 2023



రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్



మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి

నవతెలంగాణ-మెదక్

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అమెరికా ఎన్నారైల సమావేశంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ గురించి మాట్లాడిన మాటలను బిఆర్ఎస్ వక్రీకరించడాన్ని తప్పుపట్టారు. తెలంగాణలో చిన్న, సన్నకారు రైతులకు 8 గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని, కానీ తాము 24 గంటలకు ఉచిత విద్యుత్ ఇస్తామని తెలిపారు. ఉచిత విద్యుత్‌ను ప్రారంభించినది కాంగ్రెస్ అనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులకు గుర్తుండాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఉచిత విద్యుత్ కోసం పోరాటం చేస్తుంటే కేసీఆర్ చంద్రబాబు పక్కన ఉన్న విషయం గుర్తుచేసుకోవాలన్నారు. రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు పని చేస్తామని, పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై మాట్లాడినట్లు తెలిపారు. రైతులను తప్పు దోవ పట్టించడానికే కేటీఆర్ ఇలాంటి చీప్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు.

కొత్త ప్రయోగాలు.. ఆవిష్కరణలకు అవకాశం

● పాఠశాల నుంచి ఐదు నామినేషన్లు ● ఆగస్టు 31 వరకు గడువు ● జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్

నవతెలంగాణ- మెదక్ : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మక ఆలోచనలను వెలికి తీసి భావిశాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి మరియు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ సంయుక్తంగా ప్రతి ఏడాది ఆరు నుంచి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఇన్ స్పైర్ మనాక్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి ప్రొఫెసర్ రాధాకిషన్ మంగళవారం తెలిపారు. అన్ని యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి పాఠశాల నుంచి 5 ఉత్తమమైన ప్రాజెక్టులను వెబ్ సైట్‌లో 31 ఆగస్టు లోపు అప్లోడ్ చేయాలని సూచించారు. ఇందులో భాగంగా ఇన్‌స్పైర్ ఇన్చార్జి ఉపాధ్యాయులకు ఈ నెల 15వ తేదీ శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మెదక్ డివిజన్ పరిధిలో గల ఉపాధ్యాయులకు ఉదయం 10 గంటల వరకు, నర్సాపూర్, తూప్రాన్ డివిజన్ పరిధిలోని ఉపాధ్యాయులకు మధ్యాహ్నం 2 గంటలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుడిని అవగాహన కార్యక్రమానికి పంపాలని ఆదేశించారు. అదనపు సమాచారం కోసం జిల్లా సైన్స్ అధికారిని (8328599157) సంప్రదించాలని కోరారు.

సఫాయి కార్మికుల సమ్మె, శుభ్రం కాని వీధులు






నవతెలంగాణ-నార్సింగి

పంచాయితీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె బాట పట్టారు. గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్న కారణంగా వీధులలో చెత్త కుండీలలో చెత్త పేరుకుపోతుంది. అసలే వానాకాలం, మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి జ్వరాలు ప్రబలే రోజులు కావడంతో ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. నార్సింగి మండల కేంద్రంలోనూ ఇదే పరిస్థితి కొనసాగుతుంది. నార్సింగిలో ఆదివారం వారపు సంత జరుగుతుంది. మామూలుగానయితే సోమవారం తెల్లవారు జామున పంచాయితీ కార్మికులు అంగడి వీధులను ఊడ్చి చెత్తను డంప్ యార్డ్‌కు తరలిస్తారు. కానీ సఫాయి కార్మికుల సమ్మె వలన ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోయింది. పట్టణంలోని పెద్ద బజార్, చిన్న బజార్, ముఖ్య వీధి ఎటు చూసినా చెత్తనే దర్శనమిస్తుంది. "గుడ్ గవర్నెన్స్" అవార్డు ను గెలుసుకున్న నార్సింగి పంచాయితీయేనా ఇది అన్నట్టు గా అనిపిస్తుంది. గ్రామ ప్రజలు సైతం తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయితీ కార్యాలయం వారు ఏర్పాటు చేసిన ట్రాక్టర్‌లో వేసే వారు, గత ఆరు రోజులుగా ట్రాక్టర్ చెత్తను తీసుకోవడానికి రాని కారణంగా, ఇంట్లో జమ అవుతున్న చెత్తను ఎం చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. పేరుకుపోతున్న చెత్త వల్ల రోగాల బారిన పడాల్సి వస్తుందని భయ పడుతున్నారు. సమ్మె ఎప్పుడు విరమిస్తారోనని ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే సఫాయి కార్మికులు పడే బాధలు అనేకం. చాలీ చాలని జీతాలతో సతమతమవుతూ, ఉద్యోగ భద్రత లేక, రోగాల బారిన పడితే చికిత్స చేయించుకోవడానికి ఈ.ఎస్.ఐ లేక ఇబ్బందులు పడుతున్నారు. కరోనా కాలంలో ప్రజలు ప్రాణ భయంతో బయటకు రాని సమయంలో తాము ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేశామని గుర్తు చేస్తున్నారు. సమ్మె చేస్తున్న నార్సింగి మండల పంచాయితీ కార్మికులకు సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సక్క మద్దతు తెలుపుతూ మాట్లాడారు. ఒక్క పని అని కాకుండా పంచాయితీ పరిధిలోని అన్ని పనులు సఫాయి కార్మికులే చేస్తారని, అయినా ప్రభుత్వం వారి పట్ల చిన్న చూపు చూడడమేంటని, నిత్యావసర సరకుల ధరలు పెరిగినా, నెలకు తొమ్మిది వేల ఐదు వందల జీతంతో ఎలా బ్రతకుతారని, వారు కడుపులు ఎలా నింపుకోవాలని, పిల్లలను ఎలా చదివించాలని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి పంచాయితీ కార్మికులకు ఉద్యోగ భద్రతా కల్పిస్తూ పెర్మనెంట్ చేయాలని, పదహారు వేల ఐదు వందల జీతం ఇస్తూ, ఈ.ఎస్.ఐ, పీ.ఎఫ్ లాంటి సౌకర్యాలు ఇవ్వాలని లేని పక్షంలో డిమాండ్లు తీరే వరకు సమ్మె విరమించబోమని తెలిపారు.


ట్రాక్టర్ వస్తే చెత్త వేసే వారం



రోజూ పంచాయితీ ట్రాక్టర్ వచ్చినప్పుడు చెత్తను వేసే వారము, సమ్మె కారణంగా బండి రావటం లేదు, చెత్త పేరుకు పోతుంది. చెత్తను ఎటు వేయాలో అర్థం అయిత లేదు. అసలే వర్షా కాలం, రోగాలు వస్తాయని భయం కలుగుతుంది. పంచాయితీ వారు వీలైనంత త్వరగా చెత్తను తీసుకుని పోవాలి.

వేణు, దుకాణం దారుడు


కార్మికుల బ్రతుకులు మారలేదు



నేను గత ముప్పై సంవత్సరాల నుంచి నార్సింగి గ్రామ పంచాయితీలో సఫాయి కార్మికునిగా పనిచేస్తున్నాను. నా కళ్ళ ముందు ఆరుగురు సర్పంచులు మారారు. కానీ మాలాంటి కార్మికుల బ్రతుకులు మాత్రం మారలేదు. ఇన్ని సంవత్సరాలుగా పని చేస్తున్నా పెర్మనెంట్ చేయలేదు, పీ.ఎఫ్ లేదు. పీ.ఎఫ్ ఉండి ఉంటే ముసలితనంలో ఆసరా ఉండేది. జీతం చాలటం లేదు. పెద్దలు మా పరిస్థితిని అర్థం చేసుకుని జీతాలు పెంచి, పర్మినెంట్ చేయాలి.

రోమాల లక్ష్మయ్య, సఫాయి కార్మికుడు


రోగాల బారిన పడితే దిక్కెవరు



ఎంతో ఆశతో ప్రత్యేక రాష్ట్రం కోట్లాడి తెచ్చుకున్నాం, రాష్ట్రం వచ్చి తొమ్మిది ఏళ్ల అయినాయి. కానీ మా బ్రతుకులు మాత్రం మారలేవు. పెరుగుతున్న ధరలతో, చాలీ చాలని జీతాలతో ఎట్లా బతకాలి. మాలాగే మా పిల్లల బతుకులు కావొద్దు, ఈ జీతాలతో పిల్లలను ఎలా చదివించాలి. మేము చెత్తా చెదారం ఎత్తుతాం, మేము రోగాల బారిన పడితే మాకు ఎవ్వరు దిక్కు. ఈ.ఎస్.ఐ కల్పించాలి. మా డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

దొంతి స్వామి, మల్టీ పర్పస్ కార్మికుడు


అన్ని ధరలు పెరిగాయి జీతాలు పెరగలేదు



ఆరు సంవత్సరాల నుంచి తాను పని చేస్తున్న. అప్పుడు ఉన్న సరకుల ధరలు ఇప్పుడు లేవు. అన్నీ ధరలు పెరిగినా మాకు మాత్రం జీతం పెంచలేదు. పొలాలలో పని చేసే కూలీలకు రోజుకు నాలుగు ఐదు వందలు ఇస్తున్నారు. మేము తెల్లవారు జామున వస్తాం, వీధులు ఊడ్చుతాం, చెత్తను తరలిస్తాం, మోరిలు శుభ్రం చేస్తాం, ఇంకా ఏమైనా పనులు ఉంటే చేస్తాం. ఇన్ని చేసినా మాకు మాత్రం అందరి కంటే జీతాలు తక్కువ. మాకు ఈ జీతాలు సరిపోవటం లేవు, మాకు జీతాలు పెంచాలి, పర్మినెంట్ చేయాలి.

ఎర్ర బాలమణి, సఫాయి కార్మికురాలు

నూతన ఎస్టి జిల్లా కార్యదర్శిగా ధరావత్ విఠల్ నియామకం




సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-నిజాంపేట

నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షునిగా పత్‌లోత్ బాబు, జిల్లా ఎస్టీ జనరల్ సెక్రెటరీగా ధరావత్ విఠల్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు బక్కన్న గారి లింగంగౌడ్, మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ధరావత్ విఠల్, పత్‌లోత్ బాబునాయక్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ ఎస్టీ సెల్ జనరల్ సెక్రెటరీ పదవులు కట్టబెట్టినందుకు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునికి మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రానున్న రోజుల్లో ఎస్టీ గిరిజన లంబాడి సోదరులను మమేకం చేసి కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్, మాజీ సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సేవాదళ్ మండల అధ్యక్షులు ముత్యాల మధుసూదన్ రెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు బోయిని చంద్రం, రాజిరెడ్డి, సులేమాన్, నారా గౌడ్, బైండ్లపరశు రాములు, తదితరులు పాల్గొన్నారు.

రైతు బంధు నామినిని మార్చేందుకు అవకాశం




- ఏ.ఓ యాదగిరి

నవతెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బంధు పథకానికి దరఖాస్తులు స్వీకరి స్తున్నారని, అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని నార్సింగి మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు. రైతు బంధుకు కొత్తగా దరఖాస్తు చేయు పట్టాదారుడి వయసు 18 నుంచి 59 మధ్యలో ఉండాలని, 18 జూన్ 2023 కు ముందు మంజూరైన పట్టాదారు పాసుపుస్తకాలు కల వారే అర్హులని తెలిపారు. నామినిని నమోదు చేయడం కోసం, నామిని ఆధార్ కార్డుతో పాటు పట్టా పాస్ బుక్ ను తీసుకుని రావాలని, నామినీలుగా రక్త సంబంధీకులు, ఒకే ఇంటిపేరు ఉంటే ఇబ్బందులు ఉండవన్నారు. ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్, తీసుకుని వ్యక్తిగతంగా వ్యవసాయ అధికారి కార్యాలయంలో వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద దరఖాస్తుపై సంతకం చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రభుత్వం నామినీని మార్పు చేసేందుకు కూడా అవకాశం కల్పిస్తున్నదని, ఒకవేళ గతంలో నామినీగా ఉన్నావారిని (ఉదాహరణకు :తల్లి నుంచి భార్య, భార్య నుంచి తల్లి) మార్చుకోవాలని అనుకున్నవారు వారం రోజులలో మార్చుకోవాలని, కొత్తగా దరఖాస్తు చేసుకుంటున్న వారికి ఆగస్ట్ మొదటి వారం వరకు సమయం ఉందని మండల వ్యవసాయ అధికారి మెంగని యాదగిరి తెలిపారు.

వివి పాయింట్ల అవగాహన కేంద్రాల ఏర్పాటు

ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్



నవతెలంగాణ-మెదక్

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, వివి పాయింట్లపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, రమేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన ఎలక్ట్రిక్ ఓటింగ్ యంత్రాల అవగాహన కేంద్రాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా మెదక్, నర్సాపూర్ నియోజకవర్గ కేంద్రాల్లోని ఆర్డీఓ కార్యాలయంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు నియోజకవర్గాల్లోని కేంద్రాల పరిధిలో సంచార ప్రదర్శన వాహనాల ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలియజేశారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, కలెక్టరేట్ ఏవో యునస్, ఎలక్షన్ సూపరిండెంట్ హరిదీప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభం




నవతెలంగాణ-చేగుంట

ఇప్పటివరకు గ్రామపంచాయతీ నిధులతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ కాలువలను చాలావరకు అభివృద్ధి పనులు చేసుకున్నామని సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ తెలిపారు. చేగుంట పట్టణ కేంద్రం పదవ వార్డులో గ్రామపంచాయతీ నిధులు రూ.15 లక్షల రూపాయలతో మంగళవారం వార్డు సభ్యులతో కలిసి సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్ ప్రారంభించారు. సర్పంచ్ మాట్లాడుతూ ఇప్పటివరకు దాదాపుగా సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు చాలా వరకు పూర్తి చేశామని, ఈ పదవ వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు పూర్తి చేస్తామన్నారు. కాలనీవాసులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులు త్వరగా పూర్తి చేస్తామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే తమకు వెంటనే తెలియజేయాలని, ప్రజల సేవకే అంకితమై ఉన్నానని, సమస్యలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి తమకు తెలియజేయాలని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఉప సర్పంచ్ సురేఖ ఎల్లేష్, మండల మైనార్టీ అధ్యక్షులు ఎండి అలీ, డైరెక్టర్ రఘురాం, కోఆప్షన్ సభ్యులు రవి, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బాలికల ఇంటర్మీడియట్ చదువుకు భరోసా


ఉచిత బోధన వసతి సౌకర్యాలు
స్పెషల్ అధికారి ఫాతిమా



నవతెలంగాణ-వెల్దుర్తి

తల్లిదండ్రులు లేనివారు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నవారు, మధ్యలోనే చదువు ఆపేసిన వారికి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో భరోసా కల్పిస్తుందని ఆ పాఠశాల స్పెషల్ అధికారిని కౌసర్ ఫాతిమా అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉచిత బోధన వసతి సౌకర్యం ఉండడంతో విద్యార్థినిలు ఈ పాఠశాలలో చదివేందుకు మొగ్గు చూపుతున్నారన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇంటర్ కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు ఇప్పటికే ఐదు పాఠశాలల్లో ఇంటర్ తరగతులు కొనసాగుతుండగా ప్రస్తుత విద్యా సంవత్సరానికి వెల్దుర్తి పాఠశాలలో ఇంటర్మీడియట్ కోర్సులను మంజూరు చేయడం జరిగిందన్నారు. వెల్దుర్తి కస్తూరిబా పాఠశాలలో ఇంటర్ కోర్సుల ఎంపీసీ బైపిసి తెలుగు ఆంగ్ల మాధ్యమాల్లో ప్రవేశపెట్టారన్నారు గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థినిలు బైపీసీ ఎంపీసీ కోర్సుల్లో చేరేందుకు ఈ నెల 24 వరకు అవకాశం ఉందన్నారు ఆసక్తిగల విద్యార్థులు కస్తూర్బా పాఠశాలకు నేరుగా వచ్చి అడ్మిషన్ చేసుకోవచ్చని సూచించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్లకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 10 ఏళ్ల నుంచి లెక్చరర్స్ గా విధులు నిర్వహిస్తూ విద్యా బోధన చేసిన ఫిజిక్స్ లెక్చరర్ విష్ణువర్ధన్ ఇంగ్లీష్ లెక్చరర్ లక్ష్మీప్రసాద్ కామర్స్ లెక్చరర్ స్వామి శ్రీకాంత్ ఎలెదర్ బదిలీల నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు వారి వారి సొంత ప్రాంతాలకు బదిలీపై వెళ్లడం జరిగింది. వారి స్థానంలో నలుగురు కొత్త లెక్చరర్స్ బదిలీపై రావడం జరిగిందని జువాలజీ శ్యామ్ ఫిజిక్స్ మహేష్ గౌడ్ బోటనీ స్వామి ఎకనామిక్స్ నర్సింలు లెక్చరర్స్ కళాశాలకు రావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన లెక్చరర్స్‌కు వీడ్కోలు బదిలీపై వచ్చిన లెక్చరర్లకు ఆహ్వానం అనే కార్యక్రమాన్ని కళాశాల ఏర్పాటు చేసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు.

పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి

అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్




నవతెలంగాణ-మెదక్

జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్ అధ్యక్షతన జాతీయ నులిపురుగుల దినోత్సవం, కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం డిస్టిక్ టాస్క్ ఫోర్స్ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం జూలై 20వ తేదీన నిర్వహించారు. మెదక్ జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల రెండు లక్షల 36 వేల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని సూచించారు. ఈ మాత్రలు అన్నీ అంగన్వాడి కేంద్రాలలో, అన్ని పాఠశాలలో, జూనియర్ కాలేజీలలో, మదర్సాలలో వేయాలని సూచించారు. ఒకటి నుంచి రెండు సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల మధ్య పిల్లలకు ఒక మాత్ర ఏదైనా ఆహారం తీసుకున్న తర్వాత వేయాలని తెలిపారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం గురించి వివరించారు. దోమల వల్ల వచ్చే వ్యాధులైన మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు రాకుండా దోమల నియంత్రణ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని నీటి నిల్వ లేకుండా చూడాలని, ఇంటిలోని కొబ్బరి చిప్పలు, కూలర్లు, రోళ్ళు మొదలగు వాటిలో నీరు నిలవకుండా చూడాలని, ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తెలియజేశారు. నీటి నిల్వలపై క్రిమిసంహారక మందులు చల్లించాలని, నీటి గుంటలు పెద్దగా ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబోషియా చేప పిల్లలను నీటిలో వదలాలని తెలిపారు. చలి జ్వరం, నొప్పులు ఏమైనా వస్తే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ చందు నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్ మాధురి, ఉప జిల్లా వైద్యాధికారులు డాక్టర్ విజయనిర్మల, డాక్టర్ అనిలా, డాక్టర్ అరుణశ్రీ, డీఎస్ఓ నవీన్, సహాయ మలేరియా అధికారులు విజయేందర్, కుమారస్వామి, నర్సాపూర్, మెదక్, తూప్రాన్, రామాయంపేట మున్సిపల్ కమిషనర్లు, విద్యాశాఖ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చీడపీడలపై రైతులకు అవగాహన

వ్యవసాయ అధికారి రాజశేఖర్




నవతెలంగాణ-వెల్దుర్తి

మాసాయిపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నందు వరి పంటలో ఎరువుల యజమాన్యం చీడపీడల యజమాన్యం గురించి మంగళవారం రైతులతో కలిసి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి రాజశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన కె వి కే శాస్త్రవేత్త రవి, ప్రతాప్‌లు మాట్లాడారు. వరి పంటలు యూరియాను మోతాదును తగ్గించి సిఫార్సు చేసిన మోతాదును దఫా దఫాల్గా వేసుకోవాలని సూచించారు. వరి నాటు వేసే ముందు ఫాస్ఫరస్ సోల్యూబులేషన్ బ్యాక్టీరియాని వాడడం వలన నేలలో ఉన్న భాస్వరాన్ని కరిగించి మొక్కకు ఉపయోగపడే స్థితిలోనికి తీసుకురావడం జరుగుతుందన్నారు. దీనివలన డీఏపీ వాడకం తగ్గుతుందన్నారు. అంతేకాక ఖర్చు కూడా ఆదా అవుతుందన్నారు. పీఎస్‌బిని ఇంకో విధంగా కూడా వాడుకోవచ్చన్నారు. రూట్ డిపింగ్ మెథడ్ ద్వారా ఒక గుంతలో నీళ్లను నింపి దాంట్లో పి ఎస్ బి ని కలిపి వరి నారును వేర్లు మునిగే వరకు అరగంటసేపు తడిపి నాటు వేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికార రాజశేఖర్ విస్తీర్ణ అధికారి రజిత రేవతి స్థానిక సర్పంచి మధుసూదన్ రెడ్డి ఎంపీటీసీ కృష్ణారెడ్డి బొమ్మారం సర్పంచ్ శంకర్ స్టేషన్ బాస్పేట్ సర్పంచ్ నర్సింలు మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములు గౌడ్ రామంతపూర్ ఉపసర్పంచి రామస్వామి పిఏసిఎస్ డైరెక్టర్ నర్సింలు అచ్చంపేట సర్పంచి లక్ష్మీ రామచంద్రం హక్కింపేట సర్పంచి బిడ్డలు కొప్పులపల్లి కోఆర్డినేటర్ కిషన్ గౌడ్ రైతులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి స్థలాన్ని కేటాయించాలి


అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన స్వచ్ఛంద సంస్థ సభ్యులు



నవతెలంగాణ-మెదక్

అనాథలైన వృద్ధులకు అండగా నిలిచే వృద్ధాశ్రమ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని కోరుతూ స్వచ్ఛభారత్ స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు మంగళవారం మెదక్ కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షుడు బాల్ రాజు మాట్లాడుతూ.. ఒంటరి వృద్ధాప్య వృద్ధులకు ప్రత్యేకంగా వృద్ధాశ్రమం భవనం ఏర్పాటు కొరకు రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలన్నారు. దిక్కులేని పేదలకు ఆశ్రయం కల్పించి, అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ అన్ని వర్గాలకు చెందిన దిక్కులేని అనాథ వృద్ధులకు అనాథాశ్రమం ఏర్పాటు చేయాలన్నారు. వృద్ధులకు సేవలు అందించేందుకు స్వచ్ఛభారత్ స్వచ్ఛంద సేవ సమితి సభ్యులము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. 2015 నుండి వృద్ధాశ్రమం కోసం స్థలం ఇప్పించాల్సిందిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. కానీ అనాథ వృద్ధుల సంక్షేమం పట్ల ఎవరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పాలకులు వృద్ధుల సంక్షేమాన్ని గుర్తించి వృద్ధాశ్రమ ఏర్పాటుకు స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు ప్రవీణ్, ప్రభాకర్, గోపాల్ నాయక్, జగదీష్ రాములు, చంద్రశేఖర్, కుమార్ తదితరులున్నారు.

ఉచిత లైసెన్సుకు దరఖాస్తుల ఆహ్వానం



నవతెలంగాణ-నార్సింగి

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గంలోని 18 సంవత్సరాలు పైబడిన వారికి రెండు, నాలుగు చక్రాల బండ్ల నడపడానికి లైసెన్సు, హెల్మెట్ ఇస్తున్నారని ఈ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని నార్సింగి మండలం పెద్ద తాండా బీ.ఆర్.ఎస్ గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్ కోరారు. బాషా నాయక్ దుబ్బాకలోని ఎంపీ కాంపు కార్యాలయంలో పెద్ద తాండా నుంచి 15 దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా నాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకు దాదాపు తొమ్మిది వేల దరఖాస్తులు కార్యాలయానికి వచ్చాయని, అర్హులైన యువకులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధార్ కార్డు, పాన్ కార్డు, విద్యార్హత తెలిపే మెమో లేదా బర్త్ సర్టిఫికేట్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో దుబ్బాకలోని ఎంపీ కార్యాలయంలో చేసుకోవచ్చన్నారు. ఈ నెల 13వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుకు సమయం ఉందని బాషా నాయక్ తెలిపారు

ముత్యం రెడ్డి విగ్రహానికి స్థలం కేటాయించాలి

నవతెలంగాణ-చేగుంట : దుబ్బాక నియోజకవర్గం స్వర్గీయ మాజీ చెరుకు ముత్యం రెడ్డి విగ్రహ ఏర్పాటు కోసం చేగుంట పట్టణ కేంద్రం సీఎంఆర్ కాలనీలో స్థలం కేటాయించాలని మంగళవారం చేగుంట సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్‌కు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మాసాపేట శ్రీను, నాయకులు పుర్ర ఆగమయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి చదివేలా కృషి చేద్దాం




నవతెలంగాణ-చేగుంట : ప్రతి విద్యార్థి చదివేలా అందరం కృషి చేయాలని, విద్యార్థులు వారి భవిష్యత్ కార్యాచరణకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు పేర్కొన్నారు. చేగుంట మండలం పోలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రామ సర్పంచ్ యెన్నెల్లి నిర్మల వివిధ పుస్తకాలను పిల్లలకు అందించారు. పుస్తక పఠనం అనేది పిల్లలకు చిన్న నాటి నుంచే అలవాటు చేయాలని, బొమ్మల పుస్తకాలు విద్యార్థులు ఇష్టపూర్వకంగా చదువుతారని, అందుకు పాఠశాల గ్రంథాలయం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామంలోని విద్యావంతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పిల్లలకు ఉపయోగపడే నీతి కథలు, బొమ్మల కథలు,పొడుపు కథలు, వివిధ పజిల్స్ ఉండే పుస్తకాలు పాఠశాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుమలత, భాగ్యమ్మ, స్థానిక అంగన్వాడి కార్యకర్త మమత, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

6వ రోజుకు చేరిన జీపీ కార్మికుల సమ్మె

నవతెలంగాణ-నిజాంపేట : నిజాంపేట మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె ఆరవ రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్న స్థలంలోనే వంటావార్పు చేసి అక్కడనే భోజనాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు. మండలంలోని కొన్ని గ్రామాలలో సర్పంచులు కార్మికుల చేత వెట్టిచాకిరి పని చేపిస్తున్నారని సర్పంచులు కూడా మా బాధలు అర్థం చేసుకోవాలన్నారు. సర్పంచులు తమ పంతాలను మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండలం అధ్యక్షుడు ప్రవీణ్ రాజశేఖర్, రవి, వెంకటేష్ ఇంద్ర, రాములు, లక్ష్మి, ప్రమీల, యమున, ఎల్లవ్వ, మైసయ్య, నరసవ్వ శ్యామల, మల్లేశం కుమార్ నాగవ్వ, తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డాక్టర్స్ డే దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరోనా సమయంలో ప్రాణాలను లెక్కచేయకుండా వైద్యులు అందించిన సేవలను, సమాజంలో వారి ప్రాధాన్యతను గుర్తుచేసుకుంటూ వైద్యులను సన్మానించారు. ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటరమణ మాట్లాడుతూ తల్లిదండ్రులు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ఇస్తారన్న బాధల నుంచి, విపత్తుల నుంచి ప్రాణాన్ని కాపాడే ప్రత్యక్ష దైవాలే డాక్టర్లు అని, కరోనా సహా అన్ని ఆరోగ్య విపత్తుల కాలంలో వైద్యుల సేవలు త్యాగపూరితమైనవన్నారు. కరోనాను ఎదుర్కునే క్రమంలో తమ ప్రాణాలను కూడా ఫణంగా పెట్టి రోగులకు సేవలందించిన ప్రతి డాక్టర్‌కు, వారికి సహకరిస్తున్న కుటుంబ సభ్యులకు పేరు పేరునా అభినందించారు. జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారి యొక్క కుల, మత, ధనిక,పేద అని బేధం లేకుండా అందరూ ఒక్కటే భావనతో ప్రాణాలు కాపాడేందుకు నిర్విరామంగా కృషి చేసే వైద్యులు దైవంతో సమాన మన్నారు. తూప్రాన్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అమంసింగ్ మాట్లాడుతూ తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు గుర్తించి వారిని డాక్టర్స్ డే సందర్భంగా సన్మనించినా జి.యం.అర్ వరలక్ష్మి ఫౌండేషన్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.యం. ఆర్ పోచంపల్లి హైవేస్ సిబ్బంది పరందామన్, ప్రవీణ్ కుమార్, సతీష్ కుమార్ పట్నాయక్, సిబ్బంది, ఫౌండేషన్ ఇంచార్జ్ శ్రీనివాస్, రక్ష ఇంచార్జ్ వేంకటపతి రాజు, వాలంటీర్స్ పోచలు, గోపి నాయక్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన కొమ్మట రమేష్ గత సంవత్సరం అనారోగ్యంతో మరణించారు. ఈ కుటుంబానికి ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.90 వేల చెక్కును మంగళవారం మృతుని భార్య కొమ్మట లక్ష్మికి జెడ్పిటిసి క్యాంప్ కార్యాలయంలో జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలని సీఎం కేసీఆర్ చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట మాజీ పి ఎస్ సి ఎస్ చైర్మన్ దేశెట్టి లింగం, జాల పోచయ్య, ఎమ్మార్పీఎస్టీఎస్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, తాడెం శ్రీకాంత్, పొట్టయ్య, దేవరాజ్ శ్రీనివాస్, నర్సగౌడ్, సాయిలు పాల్గొన్నారు..

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించాలి



నవతెలంగాణ-తొగుట

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను ప్రోత్సహించాలని ఉప సర్పంచ్ మష్కి రమేష్ అన్నారు. మంగళవారం బండారు పల్లి గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల లో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నోట్ బుక్స్, యూనిఫామ్ ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి లో 10 జీపీఏ సాధించిన విద్యార్థుల ఉన్న త చదువుల కోసం బాసర త్రిబుల్ ఐటి లాంటి వాటిలో ఎక్కువ మంది విద్యార్థుల సీట్లు లభిస్తు న్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దామోదర్ రెడ్డి, బ్రహ్మం, రవీందర్ రెడ్డి, జయసింహా రెడ్డి,రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ



4

సిద్దిపేట

బుధవారం 12 జులై 2023

పాములపర్తి విద్యార్థులకు సన్మానం



నవతెలంగాణ-మర్కుక్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత మీద సోమవారం హైదరాబాద్ లో ని తాజ్ హెూటల్ లో నిర్వహించిన క్విజ్ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి విద్యార్థులు నాగచైతన్య రెడ్డి, కీర్తనలు రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. మంగళవారం మంగళవారం గజ్వేల్ ఏసీపి రమేష్ గౌడ్ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు తదితరులున్నారు.

లర్నింగ్ లైసెన్సుల పంపిణీ



నవ తెలంగాణ- దుబ్బాక

మెదక్ పార్లమెంట్ సభ్యుడు, బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో అందజేస్తున్న ఉచిత లైసెన్సుల శిబిరంలో భాగంగా సోమవారం సిద్దిపేట లోని ఆర్టిఏ కార్యాలయం లో 200 మందికి లర్నింగ్ లైసెన్సులను పంపిణీ చేసినట్లు బిఆర్ఎస్ వి రాష్ట్ర కార్యదర్శి శేఖర్ గౌడ్ తెలిపారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఈనెల 13 వరకు దుబ్బాకలోని మెదక్ ఎంపీ క్యాంపు కార్యాలయం లో ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్ వి దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జ్ పాపని సురేష్ గౌడ్,ఆర్టిఏ మెంబర్ ఇర్షద్ హుస్సేన్, బి.ఆర్.ఎస్.వి తొగుట మండలాధ్యక్షుడు నంట పరమేశ్వర్, ఏవి రాకేష్ ఉన్నారు.

సాగు వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ కొండపాక

రైతులు తాము సాగు చేసే ప్రతి గుంటను సైతం వ్యవసాయ శాఖ విస్తరణ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని గజ్వేల్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాబు నాయక్ తెలిపారు. మంగళవారం వ్యవసాయ శాఖ అధికారి ప్రియదర్శిని తో కలిసి కుకునూరుపల్లి లో జరుగుతున్న సాగు వివరాల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈఓ , రైతులకు లకు సూచనలు చేశారు. సాగు వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని లేనిచో ధాన్యం కొనుగోలు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు. అలాగే రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు జూన్ 18 వరకు పాస్ బుక్ లు వచ్చి దరఖాస్తుచేసుకొని వారు వెంటనే స్వయంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇదివరకే రైతు బీమా చేయించుకున్న రైతుల ఆధార్ కార్డులో తప్పులు నామినీల పేర్లను సరిచూసుకొని మార్చుకోవాలన్నారు.

కుటుంబ నియంత్రణపై అవగాహన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం పిహెచ్ సీ పరిధిలోని రేగొండ గ్రామంలో డాక్టర్ తులసి ఆధ్వర్యంలో కుటుంబ, జనాభా నియంత్రణపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం క్యాంప్ ఏర్పాటు చేసి బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల సూర్య రెడ్డి, ఏఎన్ఎం చంద్రకళ , హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, ఆశాలు పాల్గొన్నారు.

మత్స్య పారిశ్రామిక సంఘం ఎన్నికలు




నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రేగొండ గ్రామంలో మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు ఎన్నికల అధికారి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా ఎడల వనేశ్, ఉపాధ్యక్షులుగా రమేష్, కార్యదర్శిగా గంగారబోయిన వనేశ్, కోశాధికారిగా వై శ్రీనివాస్, డైరెక్టర్లుగా లింగయ్య, అశోక్, మహేష్, యాదగిరి, వీరయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు వనేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు అన్నాడు. ముదిరాజుల సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ అందరికి సహకారంగా ఉంటానని తెలిపాడు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా పెండెల ఐలయ్య హాజరయ్యారు.

కురుమ సంఘ ఎన్నికలు

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో మంగళవారం కురుమ సంఘం ఎన్నికలు మాజీ అధ్యక్షులు జాతరగొండ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించా రు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా మోటే అంజనేయులు, ఉపాధ్యక్షులుగా గాంబీరపు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నిక చేసినందుకు ధన్యవాదాలు అన్నారు. కురుమ సంఘ బలోపేతానికి ఎల్లవేళలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు శీలం రాజయ్య గంభీరపు మధుసూదన్, బండారి రవీందర్, పాములపర్తి సాగర్, బొజ్జపురి రవి, వేముల మురళి, రాజు, ఇతర కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలి













● సిఐటీయు సిద్దిపేట జిల్లా సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన గ్రామపంచాయతీ కార్మికుల బతుకులు మారడం లేదని కనీస వేతనాలు రూ.26 వేలకు పెంచి అమలు చేయాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, నియోజకవర్గంలో గ్రామపంచాయతీ కార్మికులందరికీ దళిత బంధు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ ఐవోసి వద్ద సమ్మె ఆరవ రోజు చేరింది అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు వేతనల పెంపుదల కోసం సమ్మె చేయడం జరుగుతుందని తెలిపారు. వేతనాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కు అనేకసార్లు మొరపెట్టుకున్నామని అన్నారు. పెరుగుతున్న ధరలతో ప్రభుత్వం ఇచ్చే వేతనాలు 9,500 సరిపోవడం లేదని అన్నారు అనేక గ్రామాల్లో వీటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందని అన్నారు. 11వ పిఆర్సి ప్రకారం కనీస వేతనం 19500 నిర్ణయించిందని వాటిని కూడా అమలు చేయని పరిస్థితి ఉందని అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామ ప్రజల కోసం ఆరోగ్యాలు పాడైన పని చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని అన్నారు. కార్మికులందరికీ ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని గుర్తింపు కార్డులు డ్రెస్సులు సబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆదివారం పండుగ సెలవులు కట్టి ఇవ్వాలని వేధింపులు అరికట్టాలని అన్నారు ప్రమాద బీమా 10 లక్షలు,రూపాయలు కల్పించాలని అర్హులైన వారికి కరోబాలుగా నియమించాలని, కారోబార్లను పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ యూనియన్ సిఐటియు నాయకులు మహాలక్ష్మి ఎస్ మల్లయ్య, నాంపల్లి ,తిరుపతి, లచ్చయ్య పెంటవ్వ బాలవ్వ ఎల్లం ,సతయ్య, నరేష్, పోశయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల: గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట కార్మికులు చేస్తున్న సమ్మెకు ప్రతాప్ రెడ్డి సంఘీభావం తెలిపారు. సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరుకుంది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నమ్మించి అధికారంలోకి టిఆర్ఎస్ వచ్చిందని, అలాంటిది ఈ రోజు ధర్నాలు, రాస్తారోకోలు, రిలే నిరాహారదీక్షలు చేస్తున్నా పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రేజరిల ద్వారా వేతనాలు అందించాలని కోరారు.పి.ఆర్.సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ 19000 రూపాయల వేతనం చెల్లించాలని, జీవో 60 ప్రకారం స్వీపర్లకు వేతనం ఇవ్వాలన్నారు.కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా గుర్తించాలన్నారు.జీవో 51 సవరించి మల్టీ పర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కార్మిక చట్టాలను వీరికి వర్తింప చేయాలని,విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కోరారు.పి.ఎఫ్,ఈ.ఎస్.ఐ ప్రమాద బీమా గ్యారంటీ గుర్తింపు కార్డులను కార్మికులకు అందించాలని,కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల డిమాండ్లు పరిష్కారమయ్యే వరకు కాంగ్రెస్ అండగా ఉంటుందని తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కాటం మల్లేశం, మత్స్యశాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంజె మల్లేశం, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్ ,కామిడి జీవన్ రెడ్డి, రాగుల శ్రీనివాస్ రెడ్డి,తిప్పతి రమేష్,బుట్టి యాదగిరి,దాసరి శ్రీకాంత్, తుమ్మ శ్రీనివాస్,జంబుల వెంకట్ రెడ్డి, చంద్రయ్య, కొమ్మూరి యువసేన నాయకులు బక్క ప్రవర్ధన్, గాజుల రాజు యాదవ్, ఎర్రమైసగళ్ల గణేష్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ రాయపోల్

గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలని, బిల్ కలెక్టర్, కారోబార్ లను సహాయ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల మండల యూనియన్ అధ్యక్షులు భరత్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెలో భాగంగా ఆరవ రోజు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో దీక్ష నిర్వహించి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను వెంటనే రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులను క్రమబద్ధీకరించాలి అన్నారు. జీవో నెంబర్ 51 వెంటనే సవరించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ వంటి సౌకర్యాలు కల్పించి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఆదివారాలు, పండగ సెలవులు, జాతీయ అర్జిత సెలవు దినాలు అమలు చేయాలని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ ప్రసాద్, గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు నరసయ్య, ఎల్లం, లక్ష్మి, రాజు, బాలరాజు, నర్సింలు, స్వామి, నరసవ్వ, వీరస్వామి పాల్గొన్నారు.

నవ తెలంగాణ - దౌల్తాబాద్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా సిఐటి ఆధ్వర్యంలో సమ్మె 6 రోజుకు చేరిన సందర్భంగా మంగళవారం మండల కేంద్రమైన ప్రధాన వీధుల్లో కార్మికులు ర్యాలీ నిర్వహించారు. చత్రపతి శివాజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం మండల సఫాయి కార్మిక సంఘం అధ్యక్షుడు బోటుక రాములు మాట్లాడుతూ ప్రతినిత్యం మా ప్రాణాలను బలంగా పెట్టి మాకు న్యాయపరంగా రావలసిన డిమాండ్లను పరిష్కారం చేయాలని గత ఆరు రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉలుకు పలుకు లేకపోవడం బాధాకరమన్నారు అందుకోసం భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశామన్నారు ఈ కార్యక్రమంలో నాగరాజు భాగ్య ఫకీర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పొద్దున లేవగానే గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దుతున్న మాకు కనీస వేతనాలు అమలు చేయ డం లేదని గ్రామ పంచాయతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం 6వ రోజు మండల కేంద్రంలో బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు.అనం తరం వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉద యం లేవగానే గ్రామాన్ని ఊడ్చి పరిశుభ్రంగా చేస్తా మని అన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ మెన్‌గా మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నామన్నారు.వీధి వీధి దీపాలు వెలిగించి గ్రామ హెల్పర్ గా పనులు చేస్తున్న గ్రామాలలో చీకటి లేకుండా చూస్తున్నామ న్నారు.గ్రామ ప్రజలకు వివిధ రకాల సేవలో అంది స్తున్నా మా కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు మస్కురి శంకర్, ఉపాధ్యక్షుడు కాసర్ల మల్లేశం,ప్రధాన కార్యదర్శి చిన్న రాంగారి నాగరాజు,సహాయ కార్యదర్శి బరెం కల ప్రభాకర్,కోశాధికారిగా కొమ్ము కొమురయ్య, సభ్యులుగా బెజగామ రవి,ముదర కోల నారాయ ణ,వేములఘట్ కనకవ్వ,కాన్గంటి శ్యామల,బండా రు పల్లి భిక్షపతి ఉన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుండి మర్కుక్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు మంగళవారం బహుజన్ సమాజ్ పార్టీ మర్కుక్ మండల కమిటీ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు మాట్లాడారు.


రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని నూతన భూ పట్టాదారు రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మర్కుక్, ఎర్రవల్లి మరియు దామరకుంట రైతు వేదికలలో 2023 సంవత్సరానికిగాను రైతు భీమా నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి టి .నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతు బీమా పథకం లో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు మరియు రైతు బీమా లో ఇది వరకు నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలి అని, 18సం . నుండి 59 సం,, లోపు వయస్సు గల పట్టాదారులు దరఖాస్తు చేసుకోవాలని. దీనికి రైతు బీమా ఫారం, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, పట్టాదారు పాసు బుక్కు జిరాక్స్ జతపరిచి రైతు వేదిక లో వెంటనే సమర్పించాలన్నారు. రైతులు ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు, ఈ ప్రేమియంని తెలంగాణ ప్రభుత్వం చెల్లిస్తుందని. ఏ కారణం చేత రైతు మరణించిన రైతు నామినికి 5లక్షల బీమా అందించబడుతుందని. రైతు బీమా లో పేరు తప్పుగా నమోదు జరిగిన లేదా మీరు ఎంచుకున్న నామిని మరణించిన లేదా మీరు మీయొక్క నామిని ని మార్చుకోవాలి అనుకున్నా వెంటనే మీ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి మార్పులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజినీకాంత్, విష్ణు వర్ధన్, అశ్విని పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు భాజపా జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి వీరాచారి మాట్లాడుతూ భారతీయ జనత పార్టీ కోసం మరియు ప్రజల కోసం నిబద్దత గా పనిచేసే నాయకుడు,ప్రజలకు ఏ కష్టం వచ్చిన నేనున్న అంటూ ముందు నిలబడే సైనికుడు బండి సంజయ్ అని కొనియాడారు.అనంతరం పంతులు తండాలో రైనా నాయక్ ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్, ఆహార పదార్థాలను అందించారు. రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యవర్గ సభ్యులు బానోతులక్ష్మణ్ నాయక్, జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షులు నునావత్ మోహన్ నాయక్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి సంక్రె సంతోష్, మండల ఉపాధ్యక్షులు దాసరి కృష్ణ ,మండల ఎస్టీ మోర్చా అధ్యక్షులు బానోతు అనిల్ కుమార్, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు జంగపల్లి యాదగిరి, ఎస్టి మోర్చా ప్రధాన కార్యదర్శి సురేష్ రైనా, బూత్ అధ్యక్షులు కర్ణ కంటి వినయ్ కుమార్, ఉల్లెం సంపత్, లక్ష్మణ్ రాకేష్ ప్రవీణ్ పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం



నవ తెలంగాణ - దౌల్తాబాద్

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని క్రీడల నిర్వహణ దాత ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లో క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిగా హాజరై విజేతలకు బహుమతులు, నగదు రూపాయలను అందజేశారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. గ్రామీణ స్థాయి నుంచి క్రీడలకు ప్రభుత్వాలు ప్రోత్సహించినట్లయితే జాతీయ అంతర్జాతీయ క్రీడా రంగాలలో మన యువత ఎంతగానో రాణిస్తారని ఆయన అన్నారు. ప్రతి మండల కేంద్రానికి మినీ క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసినట్లయితే ఎంతోమంది క్రీడాకారులు తమ ప్రతిభను చూపిస్తారన్నారు. నిన్న జరిగిన గొడుగుపల్లి దౌల్తాబాద్ క్రీడాకారులు ప్రదర్శించిన ఆట గురించి ఈరోజు ఈ మైదానంలో మాట్లాడుకుంటుంటే నేను మంచి ఆటను మిస్ అయ్యానని ఆయన అన్నారు. త్వరలో వాలీబాల్ ఉమ్మడి దౌల్తాబాద్ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. వాటికి దుస్తులు బూట్లు మొదలగు ఆట పరికరాలను నా సొంత డబ్బులతోనే ఇప్పిస్తానని క్రీడాకారులకు హామీ ఇవ్వడం జరిగింది. చదువుతోపాటు క్రీడా రంగాల్లో రాణించినట్లయితే ముందు ముందు మంచి భవిష్యత్తును ఎంచుకున్న వారు మతం అన్నారు. అదే మాదిరిగా స్థానిక మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్ మాట్లాడుతూ సరైన క్రీడా ప్రాణాలు లేకపోవడం మూలంగా యువత 100 ఫోన్లకు పరిమితమై చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని ఆయన అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మద్యానికి ఎంత ఉత్సాహాన్ని కల్పిస్తున్నారు అందులో కొంత భాగం నైనా క్రీడలపై మక్కువ చూపి మండలానికి ఒక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముత్యం గారి యాదగిరి ఎంపీటీసీ ఆది వనిత వేణుగోపాల్ ఆట స్థలాన్ని ఆడుకోవడానికి సహకరించిన ఆది బాల్ రెడ్డి, ఆది శ్రీనివాసులు, కుమ్మరి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.


వార్డులను అభివృద్ధి చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలోని వార్డులో చెత్తను ఏరడం ముఖ్యం కాదని, ముందుగా వార్డులను అభివృద్ధి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులు, పాలకవర్గంపై ఉందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ చిన్నపాటి చినుకు పడితే వార్డ్ లో నీరు పేరుకుపోయి, దోమలు వస్తున్నాయని అన్నారు. కొన్ని వార్డుల్లో సీసీ రోడ్లు సరిగా లేకపోవడంతో గుంతలు గుంతలుగా మారాయని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని అన్నారు. చిన్నపాటి వర్షానికి యూజుడి నుండి నీళ్లు పైకి వస్తున్నాయని, దీంతో వార్డు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సమస్యలపై స్పందించాల్సిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ కేవలం చూపుకు మాత్రమే ఉన్నాడని, పనిచేయని కమిషనర్ ను ఎందుకు తీసుకొచ్చి సిద్దిపేటలో పెట్టారు అర్థం కావడంలేదని అన్నారు. మహిళ చైర్మన్ మంజుల స్థానంలో ఆమె భర్త రాజనర్సు పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో చైర్మన్ మంజులనా.. లేకుంటే రాజనర్సు అని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. వార్డు ప్రజలు తమ సమస్యను చెప్పుకుందాం అంటే చైర్మన్ మంజుల కనబడటం లేదని , వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేవలం ఎన్నికల ఓట్ల కోసం మున్సిపల్ పాలకవర్గం నాయకులు చిత్త ఎరివేసేందుకు వస్తున్నరని, వారిని వార్డు అభివృద్ధిపై నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మధు, యువజన పట్టణ అధ్యక్షులు గయాజుద్దీన్, ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

హరీశ్‌రావుపై వ్యక్తిగత దూషణలు చేస్తే ఉరికించి కొడతాం



నవ తెలంగాణ - సిద్దిపేట : మంత్రి హరీశ్ రావు పై వ్యక్తిగత దూషణలు చేస్తే ఉరికించి కొడతామని, నాయిని నరోత్తం రెడ్డి అలియాస్ దొంగ నోట్ల నరోత్తమని బీఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు మెరుగు మహేష్ అన్నారు. మంగళవారం మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి డిపాజిట్ కోల్పోయినవని, సిద్దిపేట గడ్డపై ప్రజలు ఛీ కొట్టిన చల్లని రూపాయి వని, ఎన్నికలు ముగిసిన తర్వాత ముఖం చేల్లక, కనుమరుగై మళ్ళీ ఎన్నికల మూడు నెలల ముందు వచ్చి ఎగిరి పడుతూ, ప్రజలను మోసగించేందుకు తెర లేపుతున్న ఘరానా మోసగాడవని అన్నారు. నియోజకవర్గం అధ్యక్షులు శ్యామ్ యాదవ్, పట్టణ సీనియర్ నాయకులు జువ్వన్న కనకరాజు, పట్టణ అధ్యక్షులు మహిపాల్ గౌడ్, సమన్వయకర్త ఇరుగంటి రమేష్, చిన్నకోడూరు అధ్యక్షులు గుజ్జ రాజు నంగునూరు మండల అధ్యక్షుడు గోవిందారం రవి, సిద్దిపేట రూరల్ సమన్వయకర్త అరవింద్ రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పెరిక మధు, కార్యదర్శి కంటే కనకరాజు, శనిగరం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రామేశ్వరంపల్లి విద్యార్థినికి ట్రిపుల్ ఐటీలో సీటు

నవతెలంగాణ దుబ్బాక రూరల్



అక్బర్ పేట్ భూంపల్లి మండల పరిధిలోని రామేశ్వరంపల్లి గ్రామానికి చెందిన శ్యామ ప్రత్యుష మంచి మార్కులు సాధించి బాసర ఐఐఐటి లో సీటు సాధించింది. అదే గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో చదివి సత్తా చాటడం పట్ల బీఆర్ఎస్ నాయకులు చింతల కృష్ణ విద్యార్థిని ప్రత్యూషను మంగళవారం గ్రామ ఉపసర్పంచ్ రవి, మాజీ ఎంపీటీసీ స్వామి గౌడ్, మాజీ సర్పంచ్ మల్లేశం, టెలికామ్ బోర్డ్ మెంబెర్ శ్రీనివాస్ గౌడ్, కూడవెల్లి చైర్మన్ చంద్రం, మాజీ చైర్మన్ యాదవ రెడ్డి, మాజీ గ్రామ అధ్యక్షులు బాలరాజుగారుగౌడ్,శంకర్ గౌడ్, ఎల్లం, వార్డ్ మెంబెర్ లాభన్, భూత్ కన్వీనర్ స్వామి, నర్సింలు, లింగం మరియు ఇతర గ్రామ నాయకులతో కలిసి శాలువా తో కలిసి సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిషత్ లో మంచి ఉద్యోగం సాధించి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలి ఆకాంక్షించారు. ప్రత్యూష తల్లి తండ్రులైన భూపాల్, శోభ లను సన్మానించారు.


నీటిని సంరక్షిద్దాం



నవతెలంగాణ-దుబ్బాక

నీటిని సంరక్షిద్దాం భావితరాలకు బాధ్యతగా అందిద్దామని నెహ్రూ యువ కేంద్ర దుబ్బాక బాధ్యులు చేపూరి విజయ్ కుమార్ అన్నారు. దుబ్బాక పురపాలిక పరిధిలోని లచ్చపేట వార్డులో గల తెలంగాణ మోడల్ పాఠశాలలో సోమవారం నెహ్రూ యువ కేంద్ర సిద్దిపేట వారి ఆధ్వర్యంలో "జలశక్తి అభియాన్" అన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన బి.క్రాంతి కుమార్,ఎస్.చరిత,పి. వైష్ణాంజలి లకు ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సుప్రియ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు.యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు అధికం రాజు గౌడ్,పిఇటి బొంబాయి రవీందర్,డ్రాయింగ్ టీచర్ షబానా బేగం,చిన్నరాంగారి సంజయ్ ఉన్నారు.

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలి



నవతెలంగాణ-నంగునూరు

2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని 2003 డిఎస్సి పాత పెన్షన్ సాధన సమితి నంగునూరు మండల అధ్యక్షుడు నిమ్మ భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాదులోని పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం భవనంలో టీచర్ ఎమ్మెల్సీ రఘోతం రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం నేతలు శ్రీపాల్ రెడ్డి ,బీరెల్లి కమలాకర్ సిద్దిపేట జిల్లా పీఆర్టీయూ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శశిధర్ శర్మ, పంతం వెంకటరాజం ని కలిసి వినతిపత్రం అందజేస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని వారికి విన్నవించారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారము 2003 ఉపాధ్యాయులు పాత పెన్షన్ కు అర్హులని, పాత పెన్షన్ లో చేరడానికి కేంద్ర ప్రభుత్వం ఈ ఆగస్టు 31 చివరి తేదీగా ప్రకటించినదని పీఆర్టీయూ నేతలకు వివరించారు.రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేసే బాధ్యత పీఆర్టీయూ సంఘం తీసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి మాట్లాడుతూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేసే బాధ్యత పీఆర్టీయూ సంఘం తీసుకుంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 2003 డీఎస్సీ పాత పెన్షన్ సాధన సమితి ప్రధాన కార్యదర్శి దేవేందర్, కోశాధికారి వెంకటేశం, కార్యవర్గ సభ్యులు మోహన్, గడిల శ్రీకాంత్, జైపాల్ యాదవ్, కైలాసం, రామకృష్ణ, బాలకృష్ణారెడ్డి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఐకమత్యంగా ఉండాలి



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గ్రామస్తులు అంత ఒకటే కులమని, కుల వివక్షకు తావివ్వకుండా అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండాలని గజ్వేల్ ఏసిపి మడత రమేష్ అన్నారు. మంగళవారం గజ్వేల్ ఏసీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్ లో రెండు వర్గాల మధ్య కుల వివక్షత ఏర్పడిందని పోలీసు దృష్టికి వచ్చిందన్నారు. ఆ విషయంలో ఇరు వర్గాలకు నచ్చజెప్పి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఆర్డీవో విజయేందర్ రెడ్డి, తహశీల్దార్ రఘువీరారెడ్డి, ఎస్ ఐ కృష్ణమూర్తి లు ఆధ్వర్యంలో గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.సమాజంలో అందరూ సమానమని ఏ ఒక్కరు ఎక్కువ తక్కువ కాదని భావనతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ ఘటన పై లేనిపోని అసత్య ప్రచారాలు చేస్తే చట్టపరమైన చర్యలకు కారుకుల అవతారన్నారు. పలువురు సోషల్ మీడియాలో, వాట్సప్ లలో ప్రచారం చేయడం సరికాదన్నారు.కులవివక్ష అనే పదం,కుల మత తేడాలు లేకుండా అందరూ కలసి మెలసి ఉండేలా చూసుకోవాలి పేర్కొన్నారు. తిమ్మాపూర్ ఘటనకు కారకులను చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఏవో సహదేవ్‌కు వినతిపత్రం అందజేత



నవ తెలంగాణ- గజ్వేల్

అక్రమంగా రాత్రిపూట కాళేశ్వరం కాలువ మట్టిని బండ చెరువులో పోసి పూడ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోసిన మట్టిని తొలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోదా అరుణ్ యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా ములుగు మండలం కొక్కొండ గ్రామ పరిధిలోని బండచెరువు శిఖం (ఎఫ్టిఎల్) పరిధిలో వందలాది లారిలతో కాళేశ్వరం కాలువ మట్టిని తీసుకువచ్చి పోశారన్నారు. సుమారు 5ఎకరాల పై చెరువు శిఖం ను పూడ్చివేయడం జరిగిందన్నారు.. చెరువు విస్తరణం తగ్గి వ్యవసాయ పంటలకు నీటిగండం నుంచి ఉన్నదన్నారు. భూగర్భజలాలు త్వరగా అడుగటుతాయి, చేపల వృత్తి దెబ్బతింటుంది. గ్రామ పరిధిలో 300 ఎకరాల పైగా వ్యవసాయ భూములకు నష్టం జరుగుతుందన్నారు. పంచాయతీ రాజ్ రోడ్డుకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అక్రమంగా చెరువులో మట్టిని పోసి పెట్రోల్ బంక్ నిర్మిస్తున్న యాజమాన్యంపై చర్యలు తీసుకొని చెరువులో పోసిన తొలగించి.వ్యవసాయ భూములని,మత్స్యకారులను రక్షించాలని తమరిని విజ్ఞప్తి చేశారు.

రేవంత్‌రెడ్డి ముమ్మాటికి రైతు ద్రోహి

నవ తెలంగాణ - సిద్దిపేట

రైతులకు 24 గంటల ఉచిత కరెంటు రద్దు చేస్తామన్న రేవంత్ రెడ్డి ముమ్మాటికి రైతు ద్రోహి అని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 24 గంటల ఉచిత కరెంటు రద్దు చేస్తామన్న రేవంత్ రెడ్డి వాఖ్యాలను ఖండిస్తూ బిఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. హౌసింగ్ బోర్డు కమాన్ వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను అమలుపరుస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుంటే, 24 గంటల ఉచిత కరెంటు రద్దు చేస్తాం అనడంతో కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న చిత్తశుద్ధి ఏ పాటి దో తేటతెల్లమైందన్నారు. నాటి పాలకులు వ్యవసాయం దండగ అంటే మన ముఖ్యమంత్రి కేసీఆర్ పండుగ చేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంపత్ రెడ్డి , వేణుగోపాల్ రెడ్డి, రాజనర్సు, సాయిరాం, ఆనందు, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం 12 జులై 2023

ఎల్లయ్య కుటుంబానికి కత్తి కార్తీక పరామర్శ



నవతెలంగాణ-దుబ్బాకరూరల్

అక్బర్‌పేట్ భూంపల్లి మండలం పరిధిలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఎర్రఎల్లయ్య (65) ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్ అధికార ప్రతినిధి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ మంగళవారం మృతుని సభ్యుల్ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మృతి పట్ల సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్త దేవి రెడ్డి(బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ దుబ్బాక), మంతూరి బాబు, మంతూరి ప్రసాద్, తీగల స్వామీ గౌడ్, సర్వెగరి. నర్స గౌడ్,జంగి బిక్షపతి, గుజెట్టి. బాలయ్య, బొగ్గులఅనుదీప్, ఎల్లం,రాజేశం, 'టిపిసిసి మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ' కర్నాల్ శ్రీనివాసరావు, మిద్దె భూపాల్ గౌడ్(సిద్ది పేట్ జిల్లా సేవాదళ్ కార్యదర్శి),ఐరేని సాయి తేజగౌడ్, కుస బీరయ్య,జిగురు మల్లేశం,చిగురు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-రామచంద్రాపురం

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మెన్ గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ వెన్నవరం భూపాల్‌రెడ్డి మంగళవారం హైదరాబాదులోని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ భూపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన ఏ పదవినైనా సరే సక్రమంగా క్రమశిక్షణగా నిర్వహిస్తానని ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి తెలిపారు.



90 కిలోల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో నలుగురు

వైజాగ్ నుంచి నారాయణఖేడ్ కు సరఫరా

నవతెలంగాణ-పటాన్‌చెరు

వైజాగ్ చింతపల్లి నుంచి నారాయణఖేడ్ తరలిస్తున్న 90 కిలోల గంజాయిని పటాన్‌చెరు పోలీసులు పట్టుకున్నారు. ఉమ్మడి వైజాగ్ జిల్లా చింతపల్లి ఏజెన్సీ ప్రాంతం నుంచి పటాన్చెరు మీదుగా నారాయణ ఖేడ్ అక్రమంగా తరలిస్తున్న 90 కిలోల గంజాయిని.. మంగళవారం సాయంత్రం మండలంలోని ముత్తంగి ఓఆర్ఆర్ దగ్గర పటాన్చెరు పోలీసులు తనిఖీల్లో భాగంగా వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా పట్టుబడింది. దీంతో నలుగురిని అదుపులోకి తీసుకున్న పటాన్‌చెరు పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు.

ఘనంగా సంతోష్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-గజ్వేల్

సిద్దిపేట జిల్లా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షులు, బీఆర్ఎస్‌యువ నాయకులు సంతోష్ గుప్తా జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. సంతోష్ క్రీడాకారులకు స్ఫూర్తిని అందిస్తూ, యువతకు ఆదర్శం కావాలని, ఆయురారోగ్యలతో, సుఖసంతోషాలతో, నిండు నూరేళ్ల జీవించాలని, ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలసరం ప్రవీణ్, కటకం నర్సింహా, పంగ మోహన్ బాబు, మాదాడి వినయ్ రెడ్డి, షాదుల్, శివ సాగర్, అఖిల్, సాయి మహేష్, రాజిరెడ్డి పల్లి రాజు, షాజహాన్, రాం నరేన్, మణిదీప్, సునీల్, అజయ్, యోగి, రహమాన్, పరుశురాం, షఫీ, రిజవాన్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీలో ప్రవేశాలకు ఈనెల 14 వరకు అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక



డిగ్రీ లో ప్రవేశాలకు ఈనెల 14 వరకు అవకాశం ఉందని, ఇదివరకే ఇంటర్ పూర్తి చేసిన, ఇటీవలే సప్లమెంటరీలో పాసైన విద్యార్థులు dost.cgg.gov.in అనే వెబ్‌సైట్‌లో ఆప్షన్‌లను నమోదు చేసుకోవాలని దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రమేష్ అన్నారు. తమ కళాశాలలో బీఏలో హెచ్ఈపీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీఎస్సీలో బీజెడ్సీ కోర్సులను 11 మంది అనుభవజ్ఞులైన లెక్చరర్లతో అత్యుత్తమ విద్యను బోధిస్తున్నట్లు తెలిపారు. మూడో విడత ప్రవేశాలకు ఈనెల 14 వరకు అవకాశం ఉన్నందున ఇటీవలే ఇంటర్ పాసైన విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశం పొందాలని సూచించారు. ప్రైవేటు కళాశాలల్లో చేరి అధిక ఫీజులు చెల్లించి డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం పొంది మెరుగైన సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందిపుచ్చుకోవాలని కోరారు.

రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-తొగుట, మిరుదొడ్డి, నంగునూరు

మండల రైతు సోదరులు రైతు బీమాకోసం దరఖాస్తు చేసుకోవాలని తొగుట మండల వ్యవసాయ అధికారి మోహన్, మిరుదొడ్డి వ్యవసాయ అధికారి మల్లేశం, నంగునూర్ మండలానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారులు అశోక్, సాయివర్మలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. నూతనంగా జూన్18 వరకు పట్టాదార్ పాస్‌బుక్ పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుండి 59 ఏండ్లు కలిగిన రైతులు రైతు భీమా కొరకు అర్హులన్నారు. వారి క్లస్టర్ పరిధిలో (ఏఈఓ) వ్యవసాయ విస్త రణ అధికారులకు రైతు పట్టాదార్ పాస్ బుక్, రైతు ఆధార్ కార్డు, నామిని యొక్క ఆధార్ కార్డు జిరాక్స్, దరఖాస్తు ఫారం ఆగష్టు 5 తేదీ లోగా అందజేయాలన్నారు.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

రైతులు తమ పంట పొలాల్లో ఏ ఏ పంటలు వేస్తున్నారో వాటి వివరాలను తప్పక నమోదు చేసుకోవాలని మద్దూరు ఏవో రామకృష్ణ కోరారు. మండలంలోని సలాక్‌పూర్ గ్రామంలో రైతు పత్తిపంట వివరాలను మంగళవారం నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ పంట వివరాలు పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి. ఈ వానాకాలం సంవత్సరానికి గాను ప్రతీ రైతు తమ వ్యవసాయ భూముల్లో సర్వేనెంబర్ ప్రకారం ఏ పంటలు వేశారో వాటి వివరాలను క్లస్టర్ పరిధిలో ఉన్న ఏఈఓ దగ్గర తప్పని సరిగా నమోదు చేసుకోవాలన్నారు. ఈ పంటల నమోదు ప్రకారం కొను గోలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ అఖిల్, రైతులు పాల్గొన్నారు.

జులై 16న ముహిబ్బనే తంజీమ్ ఆధ్వర్యంలో బహిరంగ సభ

నవతెలంగాణ-సిద్దిపేట



సిద్దిపేట ముస్లిం కమ్యూనిటికి సంబంధించి తంజీమ్ ఉల్ మసాజిద్ సెలక్షన్ కాకుండా ఎలక్షన్ నిర్వహించాలని ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని.. జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన స్పందన కరువైందని.. ఈవిషయం పై ఈ నెల 16 మదిన ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ముహిబ్బనే తంజీమ్ ఉల్ మసాజిద్ సభ్యులు అతీక్, అబూద్, ఘోస్, అలీ తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 1977 నుండి తంజీమ్ బై లా ప్రకారం రూకమే షోరాలను, అలాగే సదర్ లను ఎన్నుకొంటారని , కానీ కొంత మంది రాజకీయ లబ్ది కోసం, తమ స్వార్థం కోసం తంజీమ్‌ను వాడుకుంటున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం ఏర్పాటు చేయబోయే బహిరంగ సభలో ముబాసిర్లను ఎన్నుకొని, రూకమే షోరా లను ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నుకుంటామన్నారు. పట్టణ ముస్లిం సమాజం ఈ సభకు పెద్ద ఎత్తున హాజరయ్యి విజయవంతం చే యాలని కోరారు. ఈ సమావేశంలో సద్దాం, ఖాజా, అజీమ్ తదితరులు పాల్గొన్నారు.

జోగు నాగమ్మకు నివాళులర్పించిన బిఎస్పి నాయకులు



నవతెలంగాణ-మునిపల్లి

మునిపల్లి మండలం పెద్ద గోపులారం గ్రామానికి చెందిన బహుజన నాయకులు జోగు ప్రసాద్, పృథ్విల తల్లి జోగు నాగమ్మ అనారోగ్యంతో మం గళవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న బీఎస్పీ అందోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి డా.ముప్పారం ప్రకాశం మరియు పార్టీ నేతలు పెద్ద ఎత్తున పెద్ద గోపులారం గ్రామానికి చేరుకుని నాగమ్మ పార్థివ దేహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి, స్వేరో నాయకులుసునీల్, అనిల్, కిరణ్ కుమార్, సురేష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-నారాయణఖేడ్



మనూర్ మండలంలోని ఎల్గొయ్ గ్రామానికి చెందిన డా.పీఎస్ఆర్ అనుచరుడు, కాంగ్రెస్ వాది చాకలి రమేష్ ఆకస్మికంగా మృతి చెందాడు. ఈ విషయం తెల్సుకున్న టీపీసీసీ ఉపాధ్యక్షులు డా.పట్లోల సంజీవ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి.. ధైర్యం కల్పించారు. వారితోపాటు సర్పంచ్‌లు బ్రహ్మానంద రెడ్డి, విఠల్‌రావు పాటిల్, మాజీ సర్పంచ్ దీంఘబర్ రెడ్డి, శంకర్ ముదిరాజ్, సంగం అధ్యక్షులు సంగన్న అడ్వకేట్ అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు స్వామి దాస్, ప్రదీప్ గోపాల్ రెడ్డి, రాజు యాదవ్, రాజు, శివయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో బోనాల సందడి

- బోనమెత్తిన ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

నవతెలంగాణ-జోగిపేట

ఆషాడ మాసం సందర్భంగా జోగిపేటలోని పలు వార్డుల్లో బోనాల పండుగను మంగళవారం ఘనంగా జరిపారు. తూర్పు గౌని ముదిరాజ్ సంఘం, ఇందిరా నగర్ కాలనీ, శివాజీ కాలనీలలో ఉదయం నుంచే పండగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలను చక్కగా అలంకరించి, ఊరేగింపుగా తీసుకొచ్చి పోచమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఇందిరా నగర్ కాలనిలో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ హాజరై బోనమెత్తి సందడి చేశారు. తూర్పు గౌని ముదిరాజ్ సంఘం బోనాల వేడుకల్లో కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు, మాజీ ఏ ఎంసీ చైర్మన్ డీబీ నాగభూషణం, శివాజీ కాలనీలో కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు (నాని)తో పాటు తదితరులు పూజలు చేశారు.



డప్పు చప్పుళ్లకు అనుగుణంగా పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పునకాలు అలరించాయి. సాయంత్రం శివాజీ నగర్, తూర్పు గౌని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మహంకాళి ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. ఈ బోనాల జాతరలో మునిసిపల్ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, నాయకులు, ఆయా వార్డుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ





నవతెలంగాణ-కల్హేర్

ప్రపంచ జనాభా దినోత్సవన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కల్హేర్‌లో సామాజిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్ఓ ఏక్నాతం, మండల హెల్త్ సూపర్వైజర్ మాణిక్యం మాట్లాడుతూ.. చిన్న కుటుంబమే చింతలేని కుటుంబ మన్నారు. జనాభా సంఖ్య పెరుగుతుంటే అందరికీ సరైన గాలి లభించదని.. నీరు ఆహారం అన్నింటా సమస్య ఏర్పడు తుందన్నారు. ప్రతీ ఒక్కరు జనాభా నియంత్రణకు కృషి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఫార్మాసిస్ట్ జబ్బర్, పంచాయతీ కార్యదర్శి రజిత, స్టాప్ నర్సు లు.ఏఎన్ఎం లు బాలమణి, సవిత, స్కూల్ టీచర్ లక్ష్మి ప్రియా, అంగన్వాడీ టీచర్స్ నాగమణి, మహాలక్ష్మి, డీఈవో అంజయ్య, ఆశా కార్యకర్తలు దేవకళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

న్యాల్‌కల్ : ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మిర్జాపూర్ (బి) ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆసుపత్రి నుంచి వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో పాల్గొన్న వారిలో ఆసుపత్రి వైద్యులు నుపెన్ చక్రవర్తి, పంచాయతీ సెక్రెటరీ గాయత్రి, వైద్య సిబ్బంది మల్లికార్జున్, అంగన్వాడీ, ఆశా వర్కర్లు ఉన్నారు.



మిరుదొడ్డి : మండల కేంద్రంలో వరల్డ్ హెల్త్ పాపులేషన్ డే పురస్కరించుకొని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు సుల్తానా ర్యాలీ నిర్వహించారు. ఇద్దరు వద్దు, ఒక్కరే ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సుల్తానా మాట్లాడుతూ.. దేశ జనాభా నియంత్రణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. పెరుగుతున్న జనాభాను అరికట్టడంతో పాటు ప్రతి కుటుంబం ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఒక సంతానం సరిపోతుందన్నారు. చిన్న కుటుంబంతో చింతలేకుండా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన జీవీకే బిల్డర్ గిరి



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని మనసంపల్లి గ్రామంలో అంగన్వాడి చిన్నారులకు ఆటవస్తువుల కోసం రూ.25 వేలకు పైగా అందించి జీవీకే బిల్డర్ గిరి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. చిన్నారుల సమస్యలను గుర్తించిన మనసంపల్లి గ్రామస్తుడు శేఖర్ వెంటనే ఆ విషయాన్ని జీవీకే గిరి దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో ఆయన వెంటనే స్పందించి ఈ సాయాన్ని చేశాడు. కాగా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్, టై, బెల్ట్, షూ కావాలని ప్రధానోపాధ్యాయుడు అడగగానే.. వారం రోజుల్లో వారికి అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జీవీకే గిరి మాట్లాడుతూ.. సమాజ సేవలోనే ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. సేవా కార్యక్రమాల నిర్వహణ కోసం తన వంతు సహకారం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నూతన అధ్యక్షులు నాగేష్, మహేందర్, కృష్ణ, రామస్వామి, కుమార్, జీవీకే కుటుంబ స్నేహితులు యాదయ్య, శివశక్తి రాకేష్, ప్రసాద్, నరేందర్, అంగన్వాడి టీచర్లు ఆండాలు, శ్రీలత, చిన్నారుల తల్లిదండ్రులు ఉన్నారు.

జిన్నారం వైస్ ఎంపీపీకి ఘన సన్మానం

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేట గ్రామంలో నల్ల పోచమ్మ గుడి, ఎల్లమ్మ గుడి చుట్టూ సీసీవేయించి భక్తులకు సౌకర్యవంతంగా మార్చడంతో జిన్నారం మండల వైస్ ఎంపీపీ గంగు రమేష్‌ను మంగంపేట వాసులు ఘనంగా సన్మానించారు. మంగంపేట గ్రామంలో నల్ల పోచమ్మగుడి ఎల్లమ్మగుడి చుట్టూ సిసి వేయించాలని గ్రామస్తులు విజ్ఞప్తిని స్వీకరించిన జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ భక్తులకు సౌకర్యాన్ని కల్పించడంతో మంగళవారం స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో జిన్నారం మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంగు రమేష్ మాట్లాడుతూ.. ప్రజాహితంతో కూడుకున్న సేవా కార్యక్రమాలకు ఎప్పుడు ముందు



వరుసలో ఉంటానన్నారు. అభివృద్ధికి అందరూ సమిష్టిగా కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మంగంపేట మాజీ సర్పంచులు జయప్రకాశ్, మల్లేశం, వంజరి సత్యనారాయణ, రఘు బాలరాజ్, దిలీప్, లక్ష్మణ్, సంతోష్,యువకులు పలువురు నేతలు పాల్గొన్నారు

కరెంట్ వద్దనడంపై మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్‌ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిదని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు మండిపడ్డారు. మంగళవారం నంగునూరు మండలంలోని పాలమాకుల ప్రాథమిక సహకార సంఘంలో విలేకరులతో మాట్లాడుతూ.. రైతులకు కేవలం మూడుగంటలు విద్యుత్ ఉచిత ఇస్తే చాలనడం రైతుల పట్ల వాళ్ళ నీచ సంస్కృతి కి నిదర్శనమని స్పష్టమవుతుందన్నారు. గతంలో విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని విమర్శించారు.పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి అయిన నాటి నుండే రైతులపై విషం కక్కుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో రైతుల చేతుల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జడ్పీటీసీ తడిసిన ఉమా, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు సంక్షేమ ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, సొసైటి చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగంగౌడ్, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ బద్దిపడగ కిష్టారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు రాగుల సారయ్య, సంగు పురేందర్, నాయకులు ఏటీ పరమేశ్వర్,వెంకట్ యాదవ్,శేఖర్, బాలకృష్ణ, ఇమ్రాన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు నామినీ వివరాల సేకరణ

నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని పాలమాకుల గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన రైతు శామంతుల నరసయ్య నామినీ వివరాలను సేకరించినట్టు వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ తెలిపారు. నరసయ్య కుటుంబానికి ఐదు లక్షల రైతు బీమాలో నమోదు చేయడానికి నామిని వివరాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంగ కుమార్, రైతు బంధు సమితి అధ్యక్షుడు వేల్పుల ఐలయ్య, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వర్దోలు వెంకటేష్, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



హరీశ్‌రావును విమర్శిస్తే చూస్తూ ఊరుకోం

- తెలంగాణ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్

నవతెలంగాణ-గజ్వేల్

కేసీఆర్ ఆశీర్వాదంతో ప్రజల సంక్షేమానికి రోజుకు 18 గంటలు నిర్విరామంగా పనిచేస్తున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుపై ఓ బీజేపీ నాయకుడు చేసిన ఆరోపణలు సిగ్గుమాలినవి అని తెలంగాణ ఎంపీటీసీల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి సీఎం క్యాంప్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కళ్ళుండి అభివృద్ధిని చూడలేని గుడ్డివాడు.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదు అన్నారు. ఎలక్షన్లు వచ్చినపుడు మాత్రమే నీకు జిల్లా గుర్తుకు వస్తుందని విమర్శించారు. ఎల్లుపల్లిలో 355 సర్వేనెంబర్ భూమి కొని.. పక్కనే ఉన్న ప్రభుత్వ భూమి 333 సర్వేనెంబర్‌లో మూడున్నర ఎకరాలను కబ్జా చేసిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని చెప్పి 2012లో ఆర్డీవో కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయగా.. ప్రభుత్వం తిరిగి తీసుకున్నది నిజం కాదా అని గుర్తు చేశారు. బిల్డర్ పేర అవతారం ఎత్తి.. అమాయక ప్రజలను మోసం చేస్తే కేసులు పెట్టకపోతే ఏం చేస్తారంటూ మండిపడ్డారు.



బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రెండుసార్లు రాజీనామా చేసి 95 వేల ఓట్ల మెజారిటీతో గెలిచిన చరిత్ర హరీశ్‌రావుకు ఉన్నదన్నారు. రాష్ట్రంలోనే ఉమ్మడి మెదక్ జిల్లాను నెంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని పనిచేస్తున్న హరీశ్‌రావు.. ప్రాజెక్టులు నిర్మించి రైతులకు నీళ్లు ఇస్తుంటే పనికిమాలిన మాటలు మాట్లాడి.. ప్రాజెక్టులు సందర్శనకే పనికొస్తున్నాయి అని అనడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మరోమారు ఇలా ఇష్టారీతిన మంత్రిపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు కోఆర్డినేటర్ దుర్గయ్య, ఎంపీటీసీలఫూర్ అధ్యక్షులు కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కళ్యాణాకర్ నర్సింగరావు, గుంటుక రాజు, సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి





నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని జేఏసీ జిల్లా చైర్మన్ తునికి మహేష్ అన్నారు. మంగళవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె మంగళవారానికి 6వ రోజు చేరింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి.. మహేష్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా కార్మికులు సమ్మె చేస్తుంటే.. వారిని వేధింపులకు గురిచేస్తున్నారని, అలాంటివి మానుకోవాలన్నారు. సమ్మె చేస్తున్న కార్మికులను వేధింపులకు గురిచేస్తే కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేసి కార్మికుల ఐక్యత చూపిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీకాంత్, బాలు,రాజలింగం, సంతోష్, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

మిరుదొడ్డి : మండల కేంద్రంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న సమ్మెలో సీఐటీయూ నాయకులు మద్దెల అంజయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని విమర్శించారు. మల్టీ పర్పస్ పనులతో కార్మికులను అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. పనికి తగ్గ వేతనం లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నేటికీ మొద్దు నిద్ర వీడడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికులకు అనుకూలంగా స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు అంజయ్య కార్మికులు సురేందర్, రాము, దుర్గయ్య పలువురు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం





నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

వ్యవసాయానికి మూడు గంటల విద్యుత్ చాలు అని అనడం పట్ల రేవంత్‌రెడ్డి నిజ స్వరూపం బయటపడిందని ఎంపీపీ శ్రీదేవి చంద్రావు అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం వద్ద సర్పంచులతో కలిసి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో ఎంతో మంది రైతులు కరెంటు లేక రైతులు ఆత్మహత్య చేసుకున్నారని.. ఇప్పుడు రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే రేవంత్ రెడ్డి ఓర్వడం లేదని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో రైతులే రేవంత్‌రెడ్డికి గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యాదయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యాదయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మోహన్ రెడ్డి, సర్పంచులు పల్లె నరేష్ గౌడ్, సదాశివరెడ్డి, ఎంపిటిసి ఎర్ర ఎల్లం, నాయకులు రవీందర్, మల్లయ్య దశరథం, నాగరాజు, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు

నంగునూరు : నంగునూరు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను నంగునూరు వివేకానంద చౌరస్తాలో మంగళవారం దహనం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రకటనపై మండిపడ్డారు. తక్షణమే తెలంగాణ రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతాంగానికి కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత విద్యుత్ ను రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిదన్నారు. రైతులకు కేవలం మూడుగంటలు విద్యుత్ ఉచిత ఇస్తే చాలనడం.. రైతుల పట్ల వాళ్ళ నీచ సంస్కృతికీ నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఉల్లి చిన్న మల్లయ్య, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, చింతల రాం రెడ్డి, తుమ్మకోలు మహేందర్ రెడ్డి, కోల సతీష్‌గౌడ్, ఆవుల పర్శరాములు, దేవులపల్లి కనకయ్య, ఆనందం, చెలికాని మల్లేశం, రచ్చ సిద్దు, రమేష్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో ఎగిసే తారాజువ్వలు చిత్రం ప్రదర్శన

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ సంతోషి టాకీస్‌లో ప్రదర్శిస్తున్న 'ఎగిసే తారాజువ్వలు' చిన్నారుల చలన చిత్రం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందని డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ అన్నారు. శిరిడీ సాయి చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ తెలంగాణ డిస్ట్రిబ్యూటర్ పెద్దపల్లి జిల్లా అల్లం వినోద్ కుమార్ రెడ్డి, గజ్వేల్ సబ్ డిస్ట్రిబ్యూటర్ బత్తిని నరేష్ ఆధ్వర్యంలో ప్రదర్శిస్తున్న ఈ చిత్రాన్ని కుకునూర్‌పల్లి ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు మంగళవారం వీక్షించారు. ఈ చిత్రం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు కోసం మేధో సంపత్తి కోసం దోహదపడుతుందన్నారు. ప్రతీ విద్యార్థి ఈ చిత్రం చూడా



ల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి చిత్రాన్ని గజ్వేల్‌లో ప్రదర్శించడానికి ముందుకు వచ్చిన బత్తిని నరేష్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, బీఆర్ఎస్ నాయకులు ఏంబరి రామ చంద్రం, రాజిరెడ్డి,శ్రీకాంత్ గుప్త, సినీ హీరో అనిల్ మొగిలి, మల్లేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-సదాశివపేట

ఆషాడమాసాన్ని పురస్కరించుకొని సదాశివపేట ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి.. నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఫోటో వీడియో గ్రాఫర్లు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అందుకు ఐక్యతలోపమే కారణమన్నారు. అందరూ ఐక్యతతో ఉన్నప్పుడే ఆర్థికంగా ఎదుగుతారన్నారు. రాష్ట్ర సంఘం ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా అనే స్కీం పెట్టిందని అందులో ఫోటో వీడియో గ్రాఫర్ లందరూ భాగస్వాములై సభ్యత్వ నమోదు చేసుకోవాలన్నారు. సంఘ అధ్యక్షులు నాగుల విజయ్‌కుమార్ మాట్లాడుతూ.. వ్యాపార



రంగంలో అందరూ అభివృద్ధి చెంది ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు. మంత్రి రాజేందర్ గౌస్ పాషా సుధాకర్, సంగంనాయకులు జయచింతన్, కరుణాకర్, శ్రీనివాస్. మహేష్. మల్లేశం. వీరేశం, అశోక్ దేవదాస్, మధు, నరేష్ సంగమేష్, శ్రీనివాస, వీరు, మల్లేష్, రాథోడ్, రాజు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులు వంట వార్పూతో నిరసన



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీలో పని చేస్తున్న ఉద్యోగ, కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, వారికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని జేఏసీ జిల్లా నాయకురాలు దేవులపల్లి బాల్ నర్సవ్వ చేశారు. మంగళవారం నంగునూరు ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. సమస్యలు పరిష్కరించడం లేదని నిరసిస్తూ వంటవార్పూ, కోలాటం, బతుకమ్మ ఆటలు ఆడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా గత 9 సంవత్సరాలుగా కాలయాపన చేస్తూ వస్తుందని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సమ్మె చేస్తున్న కార్మికులను బెదిరింపులకు గురి చేస్తుందని ఆరోపించారు.చేత నైతే సమస్యలు పరిష్కరించాలని ఇలాంటి కుట్ర పూరిత వైఖరిని మార్చుకోవాలని ఆమె హెచ్చరించారు. ఉత్తమ అవార్డులను సాధించి పెడుతుంటే వారి శ్రమను గుర్తించకుండా వదిలేసిందని ఆరోపించారు. జీవో నెంబర్ 51 రద్దుపరిచి మల్టీపర్పస్ విధానాన్ని ఎత్తివేయాలని పేర్కొన్నారు.పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగాల భద్రత కల్పించి పర్మినెంట్ చేయాలని, కార్మికులు చనిపోతే 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జీపీ కార్మికుల న్యాయమైనా డిమాండ్ల పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే రాబోయే కాలంలో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు దేవులపల్లి రాజమౌళి, మండల అధ్యక్షుడు దేవులపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి చిట్యాల కనకయ్య, మండల ఉపాధ్యక్షుడు నర్సింలు, మండల సహాయ కార్యదర్శి కలవ్వ, బాలయ్య, వెంకన్న, పిల్లి రవి, మండలంలోని జీపీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతినెల ఒకటవ తేదీ వేతనాలు ఇవ్వాలి



నవతెలంగాణ-గజ్వేల్

ప్రతినెల 1వ తేదీ వేతనాలు ఇవ్వాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో గజ్వేల్ డివిజన్ ఆఫీసు ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి సధాకర్ ,డప్పు పరశురాములు మాట్లాడుతూ రాష్ట్రమంతా విద్యుత్ వెలుగులు వెలిగిస్తుంటే విద్యుత్ ఉద్యోగుల జీవితాల్లో మాత్రం అంధకారం ఎలా ఉంటుంది అని జీతాలు ఆలస్యంగా వేయడం వలన ఈ అమ్మాయిలు కట్టలేక చెక్ బౌన్స్ అయి నిత్యవసర సరుకులు తెచ్చుకోలేక హౌస్ కట్టలేక ఇబ్బందులకు గురవుతున్నామని వారు పేర్కొన్నారు.. 24/7 పనిచేసే ఉద్యోగులకు జీతాలు పడక మానసిక వేదన గురై ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వము మేనేజ్మెంట్ ప్రతినెల 1వ తేదీన జీతాలు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో యాదగిరి,కవిత, రవికుమార్, నాగరాజు, అమీర్ ,శ్రీకాంత్,నవనీత్, కరుణాకర్ శ్రీకాంత్ ప్రవీణ్ రెడ్డి జమీల్, బాబు తో పాటు ఉద్యోగులు అందరూ పాల్గొనడం జరిగింది.

పంట వివరాలు నమోదు చేసుకోవాలి

- ఏఈఓ శ్రీలత



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో ఏఈఓ శ్రీలత ఆధ్వర్యంలో పంట నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనగాం క్లస్టర్ పరిధిలోని జనగాం, గుబ్బడి, గౌరవెల్లీ గ్రామాల రైతులు ఈ వానాకాలం 2023 సంబంధించి ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారో వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ విస్తరణ అధికారి మీ పొలానికి వచ్చినప్పుడు రైతులు అందుబాటులో ఉండి వివరాలు అందజేయాలని అన్నారు. ఈ పంటల నమోదు వివరాలు ధాన్యం కొనుగోలుతో పాటు ప్రభుత్వం అమలు చేసే వివిధ ప్రణాళికలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బిక్షపతి, కనుకయ్య, రాజయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్నా కార్మికులపై బెదిరింపులను అరికట్టాలి

నవతెలంగాణ-కొండపాక

మధ్యాహ్న భోజన కార్మికులకు జూన్ 20 నుంచి కొత్త మేనూకు కొత్త బడ్జెట్ కేటాయించి అమలు జరపాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్మ ల బాల్ నరసయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రెండవ రోజున కొండపాక ఎంఈఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 8 ప్రకారం జీతం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీలో ప్రకటించారు కానీ నేటికి చెల్లించలేదన్నారు. ఏరియర్స్ తో సహా చెల్లించాలని కోరారు. అందుకు బడ్జెట్ కేటాయించాలని,పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే ఇవ్వాలని,గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని,ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇవ్వాలని,కొత్త మెనూకు అదనంగా బడ్జెట్ కేటాయించి కార్మికులకు అందించాలని, మధ్యాహ్నా భోజన నిర్వహణను స్వచ్ఛంద సంస్థకు ఇవ్వకూడదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను పెంచాలని,అక్రమ తొలగింపులు అరికట్టాలని, రాజకీయ వేదింపుల ఆపాలని,ప్రమాద బీమా,పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, సమ్మెకు వెళ్లాలనుకుంటున్న కార్మికులపై ప్రభుత్వ అధికారుల ఒత్తిడి తగ్గించుకోవాలని,డిమాండ్ చేశారు.జులై 12న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందని మధ్యాహ్నా భోజన పథకా కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్



నాయకులు మద్దతు తెలియజేశారు. కొమ్ము నర్సింలు ఆరుట్ల నర్సింలు బుడిగి ఆంజనేయులు మల్లేశం పంజా శ్రీనివాస్ మధ్యాహ్నా భోజన కార్మికులు ముక్కెర బాల్ నర్సయ్య,బైరెడ్డి లీల, కొమ్ము పద్మ,దయ్యాల రేణుక,పిల్లి రేణుక,గజ్వేల్ ఎల్లవ్వ,జంజరపు ఎల్లవ్వ, రుద్రారం మల్లవ్వ,ఎల్ల గారి వనిత,గాలి శాంతవ్వ, మధ్యాహ్నా భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మె ను విరమింపజేయాలి

- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

గ్రామ పంచాయితీ కార్మికుల వల్లే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయి. సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి కర్రోల్ల నవీన్ పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల ను సిబ్బందిని పర్మినెంట్ చేయాలని ఈ బడ్జెట్లో కార్మికుల



వేతనాలు పెంచాలని కారోబార్లు బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమస్యలను పరిష్కరించి సమ్మెను తక్షణమే విరామంప చేయాలన్నారు. అలాగే కార్మికులకు 26000 వేల కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జీఓ నెంబర్51 ప్రకారం మల్టిపర్పస్ విధానాన్ని రద్దు చేసి పాత కేటగిరి విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుడికి 10 లక్షల రూ. లు ఎక్స్ గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.సమ్మె ప్రారంభించి 5 రోజులు గడిచిన కూడా కనీసం సంబందించిన కార్మికశాఖ మంత్రితో చర్చలు జరపక పోవడం పై వైఖరి ఏంటని ప్రశ్నించారు. తక్షణమే చర్చ లు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె చట్టబద్ధమైన సమ్మె

- ప్రభుత్వ యంత్రాంగం కార్మికులను బెదిరింపులకు గురి చేసి సమ్మెను విచ్ఛిన్నం చేయాలని కుట్ర పన్నుతున్నారు.
- సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ :- గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరో రోజుకు చేరిన సమ్మె సందర్భంగా సిద్దిపేట పట్టణంలో గ్రామపంచాయతీ కార్మికులు బిజేఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి డిమాండ్లతో కొన్న వినతి పత్రాన్ని అందించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ చట్టబద్ధమైన సమ్మె అని ప్రభుత్వం, అధికార యంత్రాంగం కార్మికులని బెదిరింపులకు గురి చేసి పని చేయాలని ఒత్తిడి చేయడం సరైనటువంటి సరే కాదని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వారు చేస్తున్న సమ్మె పరిష్కారానికి కృషి చేయాలని అందుకు జేఏసీ నాయకులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను పరిశీలించి వెంటనే పరిష్కార మార్గం చూపాలని సందర్భంగా ఆయన కోరారు. లేనిపక్షంలో అన్ని వర్గాల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జేఏసీ చైర్మన్ తునికి మహేష్, నాయకులు రాయ నర్సు, యాదగిరి, మల్లయ్య, కనకయ్య లక్ష్మి, రాజవ్వ, పాల్గొన్నారు.

నరోత్తం రెడ్డి ఖబర్దార్?



నవతెలంగాణ -సిద్ధిపేటరూరల్

నరోత్తం రెడ్డి ఖబర్దార్ మంత్రి హరీష్ రావు పై అనవసరపు విమర్శలు చేస్తూ నోరు జారితే ఊరుకునేది లేదని వైస్ ఎంపీపీ సంతోష్ కుమార్, ఎంపీటీసీల ఫోరం మండల ఉపాధ్యక్షుడు హరీష్ అన్నారు. మంగళవారం నారాయణరావుపేటలో మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో గొప్ప వ్యక్తి మంత్రి హరీష్ రావు అని 24 గంటలు నిరంతరం ప్రజల కొరకే పాటుపడుతాడని అటువంటి వ్యక్తిపై బిజెపి నేత నరోత్తం రెడ్డి విమర్శ చేయడం సిగ్గుచేటన్నారు. దేశంలో సిద్దిపేట అభివృద్ధిలో ముందంజలో ఉందని సిద్దిపేట అభివృద్ధి అందరికీ తెలుసునని ఐదు సంవత్సరాల క్రితం సిద్దిపేటలో పోటీ చేస్తే కనీసం డిపాజిట్ కూడా పొందలేని నువ్వు మంత్రి హరీష్ రావు పై విమర్శలు చేయడం సిగ్గుచేటని ఏ ఆధారాలు లేకుండా మంత్రి హరీష్ రావు పై విమర్శలు చేస్తే ప్రజలు తరిమి కొడతారని అన్నారు. పచ్చకామర్ల వారికి లోకమంతా పచ్చగా కనిపించినట్టు నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరించారు, వెంటనే మంత్రి హరీష్ రావుకు క్షమాపణలు చెప్పి తన మాటలు వెనక్కి తీసుకోవాలని లేదంటే , నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లయ్య, ఎంపీటీసీ భాను, బి ఆర్ ఎస్ పార్టీ మండల యువజన నాయకుడు భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షుడు దేవరాజు, నాయకులు ప్రభాకర్ ,బాబు, ఋషి, తదితరులు పాల్గొన్నారు.

ఇంచార్జ్‌ల పేరుతో విధులకు డుమ్మా కొడుతున్న యూడీసి

- పోస్టింగ్ ఇక్కడ విధులు ఎక్కడో
- ఎప్పుడు చూసినా యూడిసి ఖాళీ కుర్చీ దర్శనం
- ఆసుపత్రి సమస్యలు పట్టించుకోని అధికారి

నవతెలంగాణ-మద్దూరు

ఆసుపత్రిలో సమస్యలు నిరంతరం పరిశీలించాల్సిన యూ డి సి ఇంచార్జ్ పేరుతో విధులకు ఎగనాగం పెడుతూ విధులకు హాజరు కావడం లేదని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. ఆసుపత్రిలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో యూ డి సి నిర్లక్ష్యం చేస్తున్నాడని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రిలో పనిచేసే సిబ్బందికి సరైన సౌకర్యాలు లేక సిబ్బంది సైతం అనేక ఇబ్బందుల పాలు అవుతున్నా యు డి సి పట్టించుకోవడం లేదు. ఆస్పత్రిలో మరుగుదొడ్ల లో నీటి వసతులు లేకపోవడంతో



ఆసుపత్రికి వచ్చే గర్భిణి స్త్రీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజలు తెలిపారు. ఆసుపత్రిలో మైనర్ రిపేర్ కోసం కోసం ప్రభుత్వం 15 లక్షల రూపాయలు నిధులను విడుదల చేసినా సదరు యూ డి సి కాంట్రాక్టర్ పై ఒత్తిడి తెచ్చి పనులు చేయించాల్సింది పోయి అతనే విధులకు ఎగనాగం పెట్టడంతో మూడు నెలలుగా ఆసుపత్రి మైనర్ రిపేర్ మరమ్మతులు నిలిచిపోయాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. యూ డి సి మద్దూరు పోస్టింగ్ ఆసుపత్రికి రాకుండా ఇంచార్జ్ సాకుతో విధులకు హాజరు కాకపోవడంతో ఎప్పుడు చూసినా యూ డి సి రూమ్ తాళం వేసి దర్శనమిస్తుంది. ఇంచార్జ్ ల పేరుతో విధులకు ఎగనామం పెడుతున్న యుడిస్ పై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చెయ్యండి

- వామ పక్ష విద్యార్థి సంఘాల నాయకులు

నవతెలంగాణ-చేర్యాల:

విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం నేడు(బుధవారం) చేపట్టిన రాష్ట్రవ్యాప్త విద్యా సంస్థల బంద్ ను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ బి విద్యార్థి సంఘ నాయకులు విద్యాసంస్థలు, విద్యార్థులకు పిలుపునిచ్చారు.మండల కేంద్రం లో మంగళవారం వారు మాట్లాడుతూ పెండింగులో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘాల నాయకులు మహేష్, లింగం, రాజు తదితరులు పాల్గొన్నారు.

